


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 10-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 261 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### మహాత్మా గాంధీ బోధనలు

## ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**భాజపా ఎంపీలు 150కి.మీ పాదయాత్ర చేపట్టాలి**

**ప్రధాని నరేంద్ర మోదీ సూచన**

దిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని భాజపా పార్లమెంటు సభ్యులు ఒక్కొక్కరు 150కి.మీ పాదయాత్ర చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ఈ మేరకు మంగళవారం జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన ఎంపీలను కోరినట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. గాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31 మధ్య ఒక్కో రోజు 15కి.మీ చొప్పున మొత్తం 150 కి.మీ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రాజ్యసభ సభ్యులు భాజపా బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో యాత్ర చేపట్టాలని కోరారు.

పాదయాత్ర సందర్భంగా గ్రామాల్లో మొక్కలు నాటడం, ప్రకృతి వ్యవసాయంపై ప్రజల్లో అవగాహన పెంచాలని మోదీ ఆదేశించినట్లు జోషి తెలిపారు. అలాగే గ్రామాల పునరుజ్జీవం, స్వయం సమృద్ధిపై దృష్టి సారించేలా యాత్ర కార్యాచరణని



రూపొందించనున్నామన్నారు. మహాత్మా గాంధీ బోధనలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా యాత్ర కొనసాగతుందన్నారు. ఇటీవల బడ్జెట్ సందర్భంగా గాంధీకి గొప్ప నివాళిగా వికీపీడియా తరహాలో గాంధీపీడియా రూపొందించనున్నామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించిన విషయం తెలిసిందే.

## జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

**జిల్లా ఇన్ చార్జి మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు**



శ్రీకాకుళం : జిల్లా సమగ్ర అభివృద్ధికి త్రికరణశుద్ధిగా పని చేయనున్నట్లు జిల్లా ఇన్-చార్జి మంత్రి మరియు దేవాదాయ శాఖామాత్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరు సమావేశ మందిరంలో రహదారులు మరియు భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ తో కలసి వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇన్-చార్జి మంత్రివర్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తనను ఈ జిల్లాకు ఇన్-చార్జి మంత్రిగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నియమించారని, తొలిసారిగా జిల్లాకు వచ్చి జిల్లా స్థితిగతులను, అభివృద్ధి పనులను తెలుసుకోవడానికి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు

తరువాయి 2లో..

### బడ్జెట్ సమావేశాల సందర్భంగా

## గవర్నర్‌తో సీఎం జగన్ భేటీ



విజయవాడ : బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో వివిధ అంశాలపై చర్చించే క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గవర్నర్ నరసింహన్‌తో భేటీ అయ్యారు. ఈ క్రమంలో సీఎం జగన్ నగరంలోని గేట్‌వే

తరువాయి 2లో..

### వాస్తవిక దృక్పథంతో

## అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి

**సమావేశాల నిర్వహణపై స్పీకర్ తమ్మినేని**



అమరావతి : ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై స్పీకర్ తమ్మినేని సీతారాం సమీక్ష చేపట్టారు. సీనియర్ ఐఏఎస్ అధికారులుతో జరిగిన సమీక్షలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై వారికి పలు

తరువాయి 2లో..

## తెదేపాలోనే కొనసాగుతా



విజయవాడ: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డిని తాను కలిసిన మాట వాస్తమేనని.. ఎంపీ సుజనాచౌదరితో ఇప్పటికీ సంబంధాలు కొనసాగుతున్నాయని తెదేపా ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చెప్పారు. అయితే తెదేపాను వీడాల్సిన అవసరం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈనాడు-ఈటీవీతో ఆయన మాట్లాడారు. నిర్మాతగా ఎన్నో సినిమా కథలు తాను విన్నానని.. ఇప్పుడు

తరువాయి 2లో..

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవాలు





తరువాయి 2లో..

### నేరాలు, ఘోరాలు చూస్తుంటే

# నాకు బాధేస్తోంది

**కార్యకర్తలపై దాడులు సహించబోం**

**మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు**



అనంతపురం : నేరాలు, ఘోరాలు, హత్యలను ప్రజలెవరూ ఒప్పుకోరని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితులు కల్పించాలని కోరారు. మంగళవారం ఆయన అనంతపురం జిల్లాలో ఆయన పర్యటించారు.

కడప విమానాశ్రయం నుంచి తాడిపత్రి మండలంలోని వీరాపురం గ్రామానికి చేరుకొని హత్యకు గురైన తెదేపా కార్యకర్త భాస్కర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తలపై దాడులను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోం. తప్పుడు పరిపాలన చేస్తే ప్రజలే బుద్ధిచెబుతారు. అన్ని గ్రామాలు తిరిగి కార్యకర్తలను కాపాడుకుంటాం. తప్పుడు కేసులు పెట్టి వేధించడం మంచిపద్ధతి కాదు. ఇవన్నీ చూస్తుంటే ఆవేదన, బాధ కలుగుతోంది. శ్రీకాకుళం

తరువాయి 2లో..

## ప్రత్యేక హోదా ఇచ్చేదిలేదు

**మరోసారి తేల్చి చెప్పిన కేంద్రం**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం మరోసారి తేల్చి చెప్పింది. ప్రత్యేక హోదాకు బదులుగా ప్రత్యేక సాయం మాత్రమే చేస్తామని ప్రకటించింది.

ఇప్పటికే ఏపీకి ప్రత్యేక సాయం ప్రకటించామని కేంద్రం తెలిపింది. పార్లమెంట్‌లో ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై వైసీపీ ఎంపీ బల్లి దుర్గాప్రసాద్ అడిగిన ప్రశ్నకు కేంద్రహోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 14వ ఆర్థికసంఘం సిఫార్సులతో హోదా అంశం మరుగునపడిందన్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య పరిష్కారం కాని అంశాలపై దృష్టిపెట్టామని తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని నిత్యానందరాయ్ ప్రకటించారు. కాగా, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ప్రధాని మోదీని కలిసి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందిగా కోరారు కూడా.

అయినప్పటికీ కేంద్రం ఏమాత్రం సానుకూలంగా స్పందించలేదు. తొలి నుంచీ ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని తేల్చి చెబుతున్న కేంద్రం.. ఇప్పుడు కూడా అదే విషయాన్ని స్పష్టం చేసింది.




### న్యాయస్థానంలో

## నరేశ్‌కు చుక్కెదురు

**రూ.18 వేల కోట్లు డిపాజిట్ చేసి.. దేశం దాటండి**

**గోయల్‌కు సూచించిన న్యాయస్థానం**

దిల్లీ: దిల్లీ న్యాయస్థానంలో జెట్ ఎయిర్ వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయల్‌కు చుక్కెదురైంది. దేశం విడిచివెళ్లడానికి మంగళవారం ఆయనకు అనుమతి నిరాకరించింది. అలాగే తన మీద జారీ చేసిన లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్‌ఓసీ)ను సవాలు చేస్తూ గోయల్ చేసిన అభ్యర్థనపై కేంద్రం సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. గోయల్ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి సురేశ్ కెయిత్ తీర్పునిస్తూ.. ప్రస్తుత పరిస్థితుల్లో తాత్కాలిక ఊరట కల్పించలేమని, ఒకవేళ దేశం విడిచి వెళ్లాలంటే రూ.18,000 కోట్లను హామీ కింద డిపాజిట్ చేయాలని కోరారు.

మే 25న గోయల్ దుబాయ్‌కు వెళుతుండగా విమానం నుంచి దింపివేశారు. దాంతో తనపై జారీ చేసిన ఎల్‌ఓసీని సవాలు చేస్తూ గోయల్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.



# గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తీసుకువస్తా

## ఫ్యాక్టరీ కార్మికుల ఆత్మీయ సత్కార సభలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



ఎమ్మెల్యే ధర్మశ్రీని సత్కరిస్తున్న షుగర్ వర్కర్సు యూనియన్ నాయకులు కె.వి.వి.ఎన్ భాస్కరరావు



ఎమ్మెల్యే ధర్మశ్రీని సత్కరిస్తున్న గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు

చోడవరం : రాబోయే ఏడాదిన్నరకాలంలోగా గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వం చేయూత అందించి పూర్వవైభవం తీసుకువస్తానని స్థానిక శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గెస్ట్ హౌస్ ఆవరణలో షుగర్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు కె.వి.వి.ఎస్ బాష్కర్‌రావు ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ కార్మికుల ఆత్మీయ సత్కార సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సత్కరించి ఫ్యాక్టరీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. ముఖ్యంగా ఫ్యాక్టరీని ఆర్ధికంగా ఆదుకోవాలని, ప్రభుత్వం ఉపాధి పథకాన్ని చెరకు సాగుకు అనుసంధానం చేయాలని,కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, దినవేతన కార్మికులను క్రమబద్ధీకరించాలని, కాంట్రాక్టు లేబరుకు ఉద్యోగభద్రత కల్పించాలని యూనియన్ నాయకులు భాస్కర రావు కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ గత ప్రభుత్వ విధ్యానాల వలన లాభాలలో ఫ్యాక్టరీ నష్టాలలో కూరుకుపోయి కార్మికుల వేతనాలు, రైతుల పేమెంట్‌లు ఇవ్వలేని పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కరిస్తానన్నారు.

**ఎమ్మెల్యేను సత్కరించిన గుర్తింపు యూనియన్ నాయకులు** : గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయిసూరిబాబు తదితరులు పోటాపోటీగా ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. దీంతో షుగర్ వర్కర్సు యూనియన్‌కు మద్దత్తుగా నిలచిన కార్మికులు వారికి అనుకూలంగా నినాదాలు చేయడంతో సభలో గందరగోలం నెలకొంది.

గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు ఎమ్మెల్యే దృష్టికి తమ సమస్యలు వివరిస్తుండగా అపోజిషన్‌కు మద్దత్తు నిస్తున్న కార్మికులు నినాదాలు చేస్తుండటంతో ఒకనొక దశలో ఉద్రిక్తంగా మారు తుండటంతో పోలీసులు కలుగ జేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు.కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే చొరవ చూపాలని, ఈ సందర్భంగా యూని యన్ నాయకులు రాము నాయుడు కోరారు. కార్మిక నాయకులు, వై.సిపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు మన నుంచే ఆరంభం కావాలి

విజయనగరం : పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని, అందరూ సహకరిస్తేనే స్వచ్ఛ నగరంగా మార్చగలమని కమిషనర్ ఎస్.ఎస్. వర్మ అన్నారు. మంగళవారం ఆయన తోటపాలెం ప్రాంతంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. ప్రజలతో మాట్లాడుతూ పారిశుధ్య పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది జనాభా గల విజయ నగరంను స్వచ్ఛ నగరంగా మార్చాలంటే అందరి సహకారం తప్పనిసరి అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటారో అదేవిధంగా తమ వీధిని, తమ కాలనీని ఉంచుకోవాలన్నారు. ఎవరో వచ్చి, ఏదో చేస్తారనే భావన విడాలన్నారు. తడి, పొడి చెత్తగా వేరుచేయడం, ఇంకుడు గుంతలు నిర్మించు కోవడం, హరితహారాన్ని విజయవంతం చేయ డం, కాలువల్లో చెత్తా చెదారాలు వేయకుండా ఉండడం, ప్లాస్టిక్ నిషేధించడం లాంటి పనులను అందరూ చిత్తశుద్ధితో చేపడితే మన నగరాన్ని మరింత సుందరంగా, సురక్షితంగా తీర్చిదిద్దుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.విజయనగరం కార్పొరేషన్ దోమల రహిత కార్పొరేషన్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పరిశుభ్రతలో ముందంజలో ఉండాలని ఎంహెచ్‌ఓ డా.ప్రణీత పారిశుధ్య ఇన్‌స్పెక్టర్లకు, సిబ్బందికి తెలియజేశారు. ఆమె పారిశుధ్య పనులను పరిశీలించారు.

## అమ్మఒడి పథకం

## ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే వర్తింపజేయాలి : సిపిఎం డిమాండ్



అనంతగిరి : అమ్మఒడి పథకం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే వర్తింపజేయాలి సిపిఎం డిమాండ్ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో టోకురు బాలిక పాఠశాలలో నెలకొన్న సమస్య లపై సీపీఎం మండల కార్యదర్శి కె మొస్య దేవన్ననీలన్న సర్వే నిర్వహించి అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఒడి పథకం ప్రైవేటు పాఠశాలలకు వర్తింపజేయడం వలన భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేటు పాఠశాలలకు అమ్మ ఒడి పథకం ఇచ్చే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు విద్యార్ధినులు మాట్లాడుతూ... మా పాఠశాలలో హిందీ లెక్కలు, ఉపాధ్యా యులు, లేరని మరుగుదొడ్లు సరిపోవడం లేదని తెలిపారు ప్రహరి గేటు సరిగా లేదని ఎన్ని సార్లు అధికారు లకు తెలిపినా ప్రయోజనం లేకుండా పోయింది అని సీపీఎం నాయకులతో అన్నారు ఈ సమ స్యను పిఓ దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రానికి కృషి చేస్తానని సీపీఎం నాయకులు హామీ ఇచ్చారు సిపిఎం దేవన్న నీలన్న పాల్గొన్నారు.

## 13 నుంచి ఆగమ అర్చకులకు పరీక్షలు



విజయనగరం: ఈనెల 13వ తేదీ నుండి ఆగమఅర్చకులకు పరీక్షలు నిర్వహిస్తునట్లు దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ ఎన్.సంధ్య తెలిపారు. మంగళవారం తన చాంబర్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 13వ తేదీ ప్రవేశ సంస్కృతం, మధ్యాహ్నం ఆహ్నికము, అలాగే వర, మధ్యా హ్నం సంస్కృతం, ఉదయం ప్రవరలో సంస్కృతం, మధ్యా హ్నం ప్రతిష్ఠ 14వ తేదీ ఉదయం ప్రవేశలో నిత్యారాధన, ప్రాయశ్చితం, మధ్యాహ్నం మౌఖికం, ప్రాక్లికల్ఎస, వరలో ఉదయం ఉత్సవ ప్రామశ్చితం, మధ్యాహ్నం ప్రాక్టికల్స్, ప్రవరలో ఉదయం ప్రతిష్ఠా ప్రాయశ్చితం, మధ్యాహ్నం మౌఖికం, ప్రాక్టికల్స్ ఉంటాయన్నారు. 40 ఏళ్ళు నిండిన వారికి వ్రాత పరీక్షల్లో ఇనహాయింపు ఉందని, అయితే పుట్టినతేదీ దరఖాస్తుతో జత చేయాలన్నారు. అలాగే ఫొటో దరఖాస్తులతో ఉండాలని, కులం, తెగ తెలుపుతూ మండలాధి కారినుండి పొందిన ధీవపత్రం జత పర్చాలన్నారు. కంపార్ట్‌మెంటు అభ్యర్ధుల విషయంలో సంస్కృతం మొదటి భాగంగాను, ఆగమ ములు రెండో భాగంగా ఓరల్, ప్రాక్టికల్స్ మూడవ భాగంగా పరిగణి స్తామని తెలిపారు. పరీక్షా రుసుం 50 రూపాయలు కంట్రోలర్, అర్చక పరీక్షలు, దేవదాయ ధర్యదాయ శాఖ విజయ వాడ చిరు నామాకు జాతీయ బ్యాంకు నుండి డిడి తీసి పంపిం చాలని పేర్కొ న్నారు. శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖ, తూర్పు గోదావరి, పశ్చామగోదావరి,కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం కర్నూల్‌లలో పరీక్షా కేంద్రాలలో ఏదైనా అభ్యర్థి ఎంచుకోవచ్చయని తెలియజేశారు. తెలుగు, సంస్కృతం, హిందీ భాషల్లోనే పరీక్షలు రాయాలని తెలిపారు.

## విజయగణపతికి పంచామృతాభిషేకాలు

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో మంగళవారం ఉదయం విజయగణపతికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. హస్తా నక్షత్రాన్ని పురస్క రించుకుని మహాగణపతికి స్నపనము, అభిషేకము, అర్చన మరియు ప్రత్యేక పూజలను దేవాలయం ప్రధాన అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ గావించారు.

మొదటి పేజీ తరువాయి

## జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

చేసివట్లు మంత్రి తెలిపారు. జిల్లా సమస్యలను తెలుసుకుని అభివృద్ధికి కావలసిన అంశాలను అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ పవర్ పాయంట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియచేసిన వివరాలను, శాసన సభ్యులు ప్రస్తావించిన అంశాలపై తగు చర్యలను తీసుకుంటామన్నారు. ముఖ్యంగా జిల్లా కలెక్టరేట్ నిర్మాణం, స్టేడియం నిర్మాణం వంటి ముఖ్య అంశాలను పూర్తి చేయవలసి వుందన్నారు. ఇరిగేషన్ కు సంబంధించి వంశధార, నాగావళి నదుల అనుసంధానం, ఒడిస్సా ముఖ్యమంత్రితో మన ముఖ్యమంత్రి ద్వారా నేరడి బ్రిడ్జి నిర్మాణం, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రైతులు పంటలు వేయుటకు అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టాలని, రైతులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ, నరసన్నపేట ఆసుపత్రి పనితీరు మెరుగు పడాలన్నారు. అధికారులు తగిన తనిఖీలు నిర్వహించాలని లేని పక్షంలో తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. పనులు సక్రమంగా చేయని సంస్థలను బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. జిల్లా వ్యవసాయ ప్రధానమైన జిల్లా అన్నారు. శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ, అన్ని కార్యాలయాలు పరిపాలన సౌలభ్యం కోసం ఒకే చోట నిర్వహించు నిమిత్తం గతంలో సమగ్ర కలెక్టరేట్ నిర్మాణాన్ని. సత్వరంగా నిర్మించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్టేడియం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వంశధార జిల్లాకు ప్రధాన ప్రాజెక్టు అని జీవనాడి అయిన వంశధార సమస్య పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఒడిషా ముఖ్యమంత్రితో చర్చించాలన్నారు. అవసరం మేరకు ఒడిశాను సందర్శించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఎ.సి.ఆడిటోరియం నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. గతంలో దేవాదాయ స్థలంలో టిడిపి నిర్మాణానికి ముందుకు వచ్చిందని దానిని పరిశీలించాలని సూచించారు. శాసన సభ్యురాలు విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలలో రహదారి సౌకర్యాలు, విద్య, వైద్య సౌకర్యాలను కలిగించాలని, మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని కోరారు. పాలకొండలో రైతుబజార్ ఏర్పాటు చేయాలని కోరారు. భామిని వద్ద కాట్రగడ ఛానల్ నిర్మాణం పూర్తి చేయాలని, గండ్లు పూర్తి చేయాలని కోరారు. శాసన సభ్యురాలు రెడ్డి శాంతి మాట్లాడుతూ, పాతపట్నం నియోజకవర్గంలో త్రాగునీరు, వైద్య సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, రాజాం, శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, కంబాల జోగులు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, ఐటిడిఎ పి.ఓ. సి.ఎం. సాయికాంత్ వర్మ, సంయుక్తకలెక్టర్-2 పి.రజనీకాంతారావు, జిల్లా రెవిన్యూ అధికారి కె.నరేంద్రప్రసాద్, సీపీఓ ఎం.మోహన్ రావు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. టి. కైలాస్ గిరీశ్వర్, వంశధార ఎస్.ఇ. సురేంద్రరెడ్డి, ఇరిగేషన్ ఎస్.ఇ. రాంబాబు, , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎం.చెంచయ్య, ప్రభుత్వవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ. కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖాధికారి జ్యోతి కుమారి , హౌసింగ్ పి.డి. టి.వేణుగోపాల్, ఎస్.సి.కార్పోరేషన్ ఇ.డి. సి.హెచ్.మహాలక్ష్మీ, సాంఘి సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కె.వి.ఆదిత్యలక్ష్మి, ఐ.సి.డి.ఎస్. పి.డి. ఎస్.డి.అనిత తదితరులు పాల్గొన్నారు.

### నేరాలు, ఘోరాలు చూస్తుంటే నాకు బాధేస్తోంది

జిల్లాలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పైనా దాడి చేశారు. ప్రకాశం జిల్లా కొండపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి పైనా దౌర్జన్యానికి పాల్పడ్డారు అని ఆవేదన వ్యక్తంచేశారు. తాడిపత్రి నుంచి కాసేపట్లో చంద్రబాబు బత్తలపల్లికి వెళ్లనున్నారు. మే 31న హత్యకు గురైన తెదేపా కార్యకర్త గుల్ల రాజు కుటుంబాన్ని ఆయన పరామర్శించనున్నారు.

**గెలుపోటములు సర్వసాధారణం**

అంతకుముందు కడప విమానాశ్రయంలో చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తలను కాపాడు కోవడానికి ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వైకాపా నేతలు చేస్తున్న దాడులను ఖండిస్తున్నట్టు చెప్పారు. తెదేపాకు సహకరించిన ప్రజలపై కూడా వైకాపా దాడులు చేస్తోందన్నారు. ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు మీడియాపైనా దాడులకు దిగి పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సర్వసాధారణమని, దాడులు చేయడం మంచి పద్ధతి కాదని చంద్రబాబు హితవు పలికారు.

### బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్‌తో సీఎం జగన్ భేటీ

హోటల్‌కు చేరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే. ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జూలై 12న ఉదయం 11 గంటలకు సభలో తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్, ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ తదితర అంశాలపై సీఎం జగన్ గవర్నర్‌తో చర్చించనున్నారు. ఇక మంగళవారం ముందుగానే గేట్‌వే హోటల్‌కు చేరుకున్న గవర్నర్ నరసింహన్‌కు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ సాదర స్వాగతం పలికారు.

### వాస్తవిక దృక్పథంతో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి

సూచనలు చేశారు. సమావేశాలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈసారి 70 మంది సభ్యులు తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారని చెప్పారు. వాస్తవిక దృక్పథంతో అసెంబ్లీ సమావేశాలు జరిగేలా కృషి చేద్దామన్నారు. సభలో మాట్లాడేందుకు అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఉద్దేశపూర్వకంగానే కొన్ని అంశాలు చర్చకు రాకుండా చేశారని అన్నారు.

ఇకపై అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరిగిందని ప్రజలు భావించేలా సమావేశాలు నిర్వహణ ఉంటుందని తెలిపారు. అధికారులు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు సిద్ధం చేసేలా ఉండాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక బృందంగా పనిచేసి శాసనసభ గౌరవాన్ని పెంచుదామని అన్నారు. ప్రభుత్వ బిల్లులను వాటి ఉద్దేశాలను ఉన్నతాధికారులు అధ్యయనం చేసిన తర్వాతే ముసాయిదాను సభ ముందు ఉంచాలని సూచించారు.

మరోవైపు అసెంబ్లీ సమావేశాలకు కల్పించాల్సిన భద్రతపైన పోలీసు ఉన్నతాధికారులతో స్పీకర్ సమీక్ష నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు సమన్వయం కోసం అసెంబ్లీ ఆవరణ బయట ఓ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భద్రత కారణాల రీత్యా అసెంబ్లీ సందర్శకుల సంఖ్యను పరిమితం చేయాలని స్పీకర్ ఆదేశించారు. రోజుకు 500 మంది వరకు మాత్రమే సందర్శకులను అనుమతించాలని స్పష్టం చేశారు. కాగా, జూలై 11 నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. 12వ తేదీన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

### తెదేపాలోనే కొనసాగుతా

తనపై సామాజిక మాధ్యమాల్లో రకరకాల కథలు అల్లడం విడ్డూరంగా ఉందని వంశీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆహ్వానం మేరకే గన్నవరం నియోజకవర్గంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ కార్యక్రమంలో పాల్గొన్నానన్నారు. తెదేపాతోనే తాను కొనసాగుతానని వంశీ తేల్చిచెప్పారు.

## ప్రజల మనిషి బొత్స : జన్మదిన వేడుకలో ప్రశంసలు



విజయనగరం: నిత్యం జన జీవన స్రవంతిలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారానికి పని చేస్తున్న రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మాత్యులు బొత్స సత్య నారా యణకు సంపూర్ణ ఆయు రా రోగ్యములతో ప్రజాసేవలో కొన సాగాలని గజపతి నగరం శాసన సభ్యులు బొత్స అప్పలనర్సయ్య ఆకాం క్షించారు. సత్తిబాబు 61వ జన్మదినం సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు పిళ్ళా విజయ కుమార్ అద్వర్యంలో పార్టీ అభిమానులు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ (సత్యాకార్యాలయం) వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తిబాబు కేంద్రసహకార బ్యాంకు అధ్యక్షునిగా, పార్లమెంట్ సభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసి జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేసారన్నారు.

తన పనితీరుతో రాజకీయాలలో రాష్ట్ర స్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందడం జిల్లా గర్వకారణమన్నారు. పురపాలక శాఖామంత్రిగా రాష్ట్రంతో పాటు జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతారన్నారు.దివంగత ముఖ్యమంత్రి డా॥ రాజశేఖరరెడ్డి సహకారంతో జిల్లాలో అన్ని రంగాలను అభివృద్ధి చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో సత్తిబాబు అవినీతి రహిత పాలనను ప్రజలకు అందజేస్తారన్నారు. గాజులరేగ వై.యస్సార్. సి.పి.నాయకులు బొత్స సత్యనారాయణ పుట్టిన రోజు సంద ర్భంగా పూల్‌బాగ్‌లోని ప్రేమ సమాజంలోని వృద్ధులకు మంగళవారం భోజనం పిళ్ళా విజయకుమార్, గడి వెంకట సత్యనారాయణ (బుజ్జి) అధ్వర్యంలో జరిపించిరి. కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు పిళ్ళా విజయకుమార్, వైసిపి రాష్ట్ర యువ జన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, జిల్లా యువజన నాయ కులు అవనాపు విక్రమ్, జిల్లా గ్రంధా లయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, ఉప్పు ప్రకాష్, రొంగలి కనకసింహాచలం, కనకల రఘు రామారావు, ముల్లు త్రినాధరావు, ఒమ్మి శ్రీను, గదుల వెంకటరావు, జానా ప్రసాద్, పొడుపురెడ్డి అప్పల నాయుడు, బంటుపల్లి నారాయణప్పడు, కర్రోతు నారాయణ, బలగం సత్తిబాబు, యడ్ల రాజేష్, కొండబాబు, సుంకరి నాయణరావు, బలగం నాయుడు, లెంక వరలక్ష్మి, గదుల సత్యలత, మంచాల శివాని, శ్రీమతియర్రంశెట్టి సునీత, దుక్క లక్ష్మి, కలపర్తి లక్ష్మి, గాయత్రి, మునీర్, అన్వర్,కైసర్, ఇంతియాజ్, చంటి, దత్తి సోము నాయుడు, సాయి మురళీ, శభరీష్, ఇప్పిలి రామా రావు, ఎం.వెంకటి, పృధ్వి, కంది అప్పారావు, మజ్జి అప్పారావు, అంబళ్ల అప్పలనాయుడు, దొంతల రమణ, దాడి శ్రీను, ఇసరపు శేఖర్‌యాదవ్, పొట్నూరు వెంకటి, తురాల శ్రీను, గొర్లి సురేష్, జమ్ము రాంబాబు, దొంతల సత్యనారాయణ, పొట్నూరు కృష్ణ, కొడితల శంకరరావు, అల్లాడ సన్యాశిరావు, జంగపు వెంకట రమణ తదితరులు మండల, పట్టణ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవాలు



హైదరాబాద్: నగరంలోని బల్కంపేటలో ఎల్లమ్మ, పోచమ్మ కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కన్నుల పండువగా నిర్వహిస్తున్న అమ్మవారి కల్యాణోత్సవాలకు పలువురు ప్రముఖులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే హరీశ్‌రావు, నగర మేయర్ బొంతు రామ్మోహన్ దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంతో బల్కంపేట ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడుతోంది.

## 47వార్డుల్లో బిజెపి సభ్యత్వ నమోదు

ములగాడ: జీవీఎంసీ 47 వాటి పరిధిలో శాంతినగర్ హిమాచల్ నగర్ ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాలిమేర శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ స్టేట్ సెక్రటరీ కాశీ విశ్వనాథ రాజు పాల్గొని స్థానిక ప్రజలతో మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని విజయం లోకి తీసుకెళ్ళి ఆలోచనతో

ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనతాపార్టీ జనతా పార్టీ స్టేట్ మోర్చా విజయబాబు సత్యనారాయణ గణేష్ వినయ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం

### బోటు ఓనర్లకు అండగా నిలుస్తాం

### మత్స్యకార ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖ సిటీః మత్యకారులు ఎదుర్కొంటున్న అన్నీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని బోటు ఓనర్లకు అండగా ఉంటామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ భరోషా ఇచ్చారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం విశాఖ ఫిషింగ్ హార్బర్లో ప్రజాదర్బార్ నిర్వహించారు. మత్స్యకారులను అడిగి సమస్యలు తెలుసు కున్నారు. వెంటనే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. బోటు ఓనర్లు మత్యకారుల ఫెండింగ్ సమస్యలను ఏపి మరపడవల సంఘం ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్లింది. డీజిల్ బకాయిలు విడుదల, డీజిల్ సబ్సిడీ రూ.12.83లకు పెంపు, అన్నీ బోట్లకు డీజిల్ సబ్సిడీ వర్తింపు, హుదూద్ తుఫాన్లో మునిగిన బోట్లకు, అగ్ని ప్రమాదాల్లో కాలిపోయిన బోట్లకు పరిహారం అందజేయడం తదితర షెండింగ్ సమస్యలతో పాటూ వేట విరామ సమయంలో మత్యకారులకు రూ.10వేలు చొప్పున పరిహారం అందించాలని సంఘ ప్రతినిధులు పీసీ.అప్పారావు, ముస్నం బాలాజీ తదితరులు ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. మత్స్యకారుల సమస్యలన్నింటీనీ వేగంగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఏడీ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ మాంబ అమ్మవారి మహోత్సవాలు



విశాఖ సిటీ: ఇసుక తోటలో వెలసియున్న కనకదుర్గ మాంబ అమ్మవారి వార్షిక మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సేవ మండలి అధ్యక్షులు రాపేటి గోవిందరాజు (స్టీల్ ప్లాంట్), కార్యదర్శి శ్రీనివాసరావులు మాట్లాడుతూ తమ పూర్వీకుల కాలం నుంచి కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలు ఈ నెల 7 నుంచి ప్రారంభించామని పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన ప్రధాన పండుగ లో తప్పెటగుళ్ళు, సాముగరిడీలు, గ్రూప్ డాన్స్ లు, ఆర్కెస్ట్రాలు, చిడతలు, రంగురంగుల విద్యుత్ దీప అలంకరణలు, మందుగుండు సామాగ్రి తో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేడు ఉదయం అం ఇది కలశాలతో జలాభిషేకం అమ్మవారికి మహిళలతో నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం పంచామ ృతాభిషేకం, కుంకుమ పూజలు నిర్వహిస్తామన్నారు. నగరంలోని ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఉత్సవాలకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి అమ్మవారి క ృపాకటాక్షాలు ఉండాలని కమిటీ సభ్యులు సీరపు శ్రీపతి, అల్ల క ృష్ణారావు, సూరి శెట్టి బుజ్జి, సూరిశెట్టి మణిబాబులు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ రామ గోవింద, అచ్చిబాబు, దుర్గాస్వరనాయుడు, వాసు, సంజీవ్ కుమార్, చిన్ని, గోవిందరావు, శ్రీధర్, వంశి, దేవరాజు, పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## 1, 8 వార్డుల్లో జోనల్ కమీషనర్ పర్యటన

భీమునిపట్నంః భీమిలీ జోనల్ ఏరియాలో గల ఒకటవ మరియు ఏనిమిదవ వార్డులలో జోనల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు పర్యటించి వార్డుల్లో గల రోడ్లు కాలువలు పరిశీలించారు ఆ ప్రాంతంలో కాలువలలో పేరుకు పోయిన చెత్తల ను వెంటనే తొలగించాలని అలాగే రోడ్లపై ఉండి పోయిన చేత్తలను వెంటనే తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడును ఆదేశించారు అలాగే నివాసితుల కు మలేరియా డెంగ్యూ వంటి రోగాలు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించి నీటి నిల్వలు లేకుండా చూసు కోవాలనీ తెలిపారు.

## ప్రజలు ప్రజామరుగుదొడ్లను వినియోగించుకోవాలి

*- కమిషనర్ డా.జి.సృజన*

విశాఖపట్నం :- నగర ప్రజలు ప్రజా మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. మానసిక వ్యాధుల ఆసుపత్రి రోడ్డులో ఒకచోట యూరినల్స్, ఇంకోచోట ప్రజా మరుగుదొడ్లను నిర్మించాలని ఆదేశించారు. అనంతరం పెదజాలరిపేటలో మహిళలకోసం మరుగుదోడ్ల బ్లాక్‌ను నిర్మించనున్నట్లు వెల్లడించారు. అక్కడి మహిళలు, పురుషులను మరుగుదొడ్లను నిమ్మిస్తున్నాం. అవసరమా అని అడగ్గా అవసరమని పేర్కొన్నారు. ఐదురోజులుగా మరుగుదొడ్లు పనిచేయడం లేదని, పిల్లలు పాడు చేస్తున్నారని, పైపులు విరిచి వేసినందున ఫ్లష్ వాటర్ లేదని వాపోయారు. పెద్దలతో పిల్లలను మందలించి మరుగుదొడ్ల ప్రాధాన్యతను వివరించాలని కోరారు. మీ ప్రాంతంలో నిర్మించిన మరుగుదొడ్లను మీరే నిర్వహించుకోవాలని, పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమని వివరించారు.

తొలుత ఆర్.కె.బీచ్‌లో క్యూ.ఆర్.కోడ్‌తో డస్ట్‌బిన్స్ తరలింపు పర్యవేక్షణను పరిశీలించారు. పర్యటనలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, ఇ.ఇ శ్రీనివాస్, స్మార్ట్‌సిటీ టెక్నీషియన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆదర్యంలో ఘనంగా జాతీయ. విద్యార్థి దినోత్సవం



భీమునిపట్నంః ఎ బి వి పి ఆదర్యం లో ఘనంగా జాతీయ. విద్యార్థి దినోత్సవం వేడుకలు ఆనంద పురం లో జరిగాయని విశాఖ జిల్లా కన్వీనర్ లోడగల అచ్చిబాబు తెలిపారు . ఈ సందర్భంగా ఆనందపురం లో సుమారు పదిహేను వందల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి స్వామి వివేకానంద విగ్రహానికి పూ లమా లలు వేసి నినాదాలు చేస్తూ ఎ బి వి పి ప్ర స్థా నాన్ని విద్యార్థుల కు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎ బి వి పి జా తీయ కార్య వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ నలభై యె ఏనిమిది లక్షల మంది విద్యార్థులు కలిగిన అతి పెద్ద విద్యార్థి సంఘంఎ బి వి పి అని అన్నారు.

విద్యారంగ సమస్యల పరి ష్కారం తో పాటు దేశభక్తి జా తీయ భావాలని పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. దేశంలో 457 విశ్వవిద్యా లయాల్లో అగ్రిక ల్చ ర్ ఇంజినీరింగ్,మెడిసిన్ తదితర విద్యా ర్థు లందరిలో ఎ బి వి పి పనిచేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో జి రాము, గురు నాయుడు, శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల వితరణ



శ్రీకాకుళం : రూరల్ మండలం పెద్దపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల పెద్దపాడు ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భం లో భాగంగా శ్రీకాకుళం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి అయిన డి రాజశేఖర్ రెడ్డి పెద్దపాడు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు సుమారుగా 35 బ్యాగులను ఉచితంగా అందజేస్తుంది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆయన ఆశయాలు లో భాగంగా ఈ కార్యక్రమం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో కే వేణుగోపాలరావు, కె రాజశేఖర్, ఎం, హనుమంతరావు, బి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పి రామారావు, పెద్దపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడైన సుగ్గు కాసులు బాబు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల వితరణ



విశాఖ సిటీః స్థానిక ఎన్‌రిచ్ ఆర్గనైజేషన్ సంస్థ నక్కవానిపాలెంలో గల జివిఎంసి స్కూలు విద్యార్థులకు పుస్తకాలు వితరణ గావించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పి. రంగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థానానికి ఎదిగారని పేర్కొన్నారు.. ఎన్‌రిచ్ సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ తిలక్ పట్నాయక్ మాట్లాడుతూ సేవా సంస్థలు ఇచ్చే వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయుడు పూర్ణయ్య, ఉపాధ్యాయులు గిరిజాక్షి, భాస్కర్, కుప్పిలి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందవేదికతో ఒత్తిడి లేని విద్య

భీమునిపట్నంః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆనందవేదికతో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడం సాధ్యమవుతుందని తాటితూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. మెహ్రా తెలిపారు. భీమిలీ మండలంలోని తాటితూరు ఉన్నత పాఠశాల విద్యార్థులతో ధ్యాన ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆనందంగా చదువుకొని విలువైన ప్రేమ,వాత్సల్యం,ఐకమత్యం, కృతజ్ఞత,అంగీకారం వంటి విలువలతో కూడిన విద్యను అందించడమే ఆనందవేదిక ముఖ్య ఉద్దేశ్యం అనీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి.ఎస్.వి ప్రసాదరావు, సత్యనారాయణ, మురళీధర్, శేఖర్, అప్పలనాయుడు, ప్రభావతి, సత్యవతి, కామేశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన నాయకులు జగదీష్ జన్మదిన వేడుకలు



నర్సీపట్నం : నర్సీపట్నం జనసేన పార్టీ నాయకులు ద్వారపూడి జగదీష్ జన్మదిన వేడుకలు పార్టీలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్‌కు పలు పార్టీల నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిలో వైసిపి నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నాయకులు గొలుసు నర్సింహమూర్తి, దాడి బుజ్జి, కాంగ్రెస్ నాయకులు సిద్ద, సత్తిబాబు, బిజెపి పార్టీ నుంచి రాజు, మిల్లు ఈశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు మారిశెట్టి రాజా, జనసేన పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల వద్ద డ్రైనేజీలతో అవస్థలు

నాతవరంః నాతవరం మండలం వైడిపేట పంచాయతీలో వెన్నలపాలెం ఎంపిపి స్కూల్ గేటుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గొంప సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ డ్రైనేజీ కాలువలు ఉండటం వల్ల విద్యార్థులకు రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా రాజగోపాల్

రావికమతంః రావికమతం మండలం పరిషత్ ప్రత్యేకాధికారిగా పి.రాజగోపాల్ బాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ పాలకవర్గం ఐదేళ్ల పాలనతో ముగిసింది. దీంతో రావికమతం పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు(ఏడిఏ)గా పని చేస్తున్న పి.రాజగోపాల్‌ను మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం నియమించింది. ఆయన ప్రస్తుతం మండల నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారు.

## త్వరలో వాలంటీర్ల ఎంపిక

గొలుగొండః ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో శాంతి భద్రతల సమాచారం అందించడానికి వాలంటీర్లను త్వరలో ఎంపిక చేస్తున్నట్లు ఎస్సై ఎం.నారాయణరావు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గొలుగొండ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో గల 16 పంచాయతీల్లో 16 మంది వాలంటీర్లను ఎంపిక చేస్తున్నామన్నారు.



*అచ్యుతాపురం : బ్రాండిక్స్ లో పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతనం 18 వేలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము మంగళవారం సర్క్యూట్ హౌస్ లో కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ కి వినతిపత్రం అందజేశారు .*

## క్రీడా వికాస కేంద్రంలో 10 నుంచి ఆడ్మిషన్లు ప్రారంభం



నర్సీపట్నంః ఈ నెల 10 నుంచి బాక్సింగ్, కరాటే, యోగా వంటి క్రీడల్లో శిక్షణ కోసం అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లు నింజాస్ అకాడమీ కోచ్ అబ్బు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నింజాస్ అకాడమీలో ఉదయం 6 గంటల నుంచి 9గంటల వరకు, అలాగే సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు శిక్షణ ఇస్తారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం డేబోర్డర్స్ ఉపకార వేతనాలు అందజేస్తోందన్నారు. 8 నుంచి 18 సంవత్సరాల మధ్య గల క్రీడాకారులు అర్హులని తెలిపారు. ప్రతీ నెలా రూ.1500 నుంచి రూ.4వేల వరకూ ఉపకార వేతనాలు క్రీడాకారుల ఖాతాలోనే నేరుగా వేస్తారన్నారు. ప్రతీ పాఠశాల, కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థుల చొప్పున శిక్షణకు పంపించాలని కోరారు.

## కామర్స్‌మేనేజ్‌మెంట్‌లో రాధికకు డాక్టరేట్

### అభినందించిన వీసీ నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగ పరిశోధకురాలు డి.రాధికకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు జి.సుదర్శన రావు, ఆచార్య ఆర్.సత్యరాజుల సంయుక్త పర్యవేక్షణలో ' వర్క్‌లైఫ్ బేలన్స్ ఏ కేస్ స్టడీ ఆన్ ఆర్ఐఎన్ఎల్-విశాఖపట్నం స్టీల్ ప్లాంట్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల పనిలో నిబద్ధత, పనిలో భారం, కుటుంబ జీవనం, వ్యక్తిగత జీవనం, జీవన సంతులనం ముఖ్యాంశాలుగా తీసుకుని తన పరిశోధన నిర్వహించారు.

ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో రాధికకు డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు.

## వంతెన పనులు ప్రారంభం

యలమంచిలి రూరల్ః ఎట్టకేలకు యలమంచిలి ఫ్లైఓవర్ వంతెన పనులు ప్రారంభమయ్యాయి. యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు చొరవతో కాంట్రాక్టరు పనులను చేపట్టారు. బకాయి పడిన బిల్లులను అందేలా చర్యలు తీసుకుండటంతో పనులు ప్రారంభించి నట్లు ఆర్అండ్‌బి డిఈ విద్యాసాగర్ తెలిపారు. పనులను పరిశీలించారు.

### వర్షాభావంతో ఆందోళన

మాకవరపాలెంః నాలుగు రోజులుగా చెదురుమదురుగా వర్షాలు కురవడంతో రైతులు వరి విత్తనాలు వేశారు. ఇప్పటికే 80శాతం వరి విత్తనాలు వేశారు. అలాగే సాగునీటి బోర్లు ఉన్న చోట వరి విత్తనాలు వేసినా వర్షాలు కురవకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.

## రికార్డు స్థాయిలో వరి విత్తనాల విక్రయాలు

రోలుగుంటః ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రోలుగుంట మండలంలో ఈ ఏడాది సుమారు 57 టన్నుల వరకు వరి విత్తనాలను రైతులు కొనుగోలు చేశారు. ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం 1351 హెక్టార్లు కాగా, రబీలో కేవలం 30 హెక్టార్లు మాత్రమే. ఈ నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేశారు. తొలి విడతగా ఆర్జీఎల్, సాంబమసూరి, సోనామసూరి, 1051, స్వర్ణ తదితర రకాల విత్తనాలను సుమారు 50 టన్నుల వరకు అధికారులు రప్పించారు. వీటిని రైతులు పోటీ పడి మరీ కొనుగోలు చేశారు. సీజన్లతో పోల్చుకుంటే ఈ ఏడాది అదికంగా విత్తనాలు విక్రయించామని మండల వ్యవసాయాధికారి విజేత తెలిపారు.

### ఊపందుకున్న వ్యవసాయ పనులు

రోలుగుంటః చిన్న పాటి వర్షాలు వరుసగా కురవడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రధానంగా కొమరవోలు, రోలుగుంట, జానకిరాంపురం తదితర ప్రాంతాల్లో ఖరీఫ్ పనులకు శ్రీకారం చుట్టారు.


**శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం, సింహాచలం**

**షార్టు టెండర్ ప్రకటన ఆర్.సి.నెం. ఇ1/1622/2017, తేది. 08-07-2019**

శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంనకు సంబంధించిన ఈ దిగువ తెలిపిన పనులకు గాను సీల్డు టెండర్లును కోరబడుచున్నవి.

| క్ర.సం | పని వివరము | సుమారు పని విలువ | ప్రథమ ధరావత్తు | షెడ్యూలు ఖరీదు | కాంట్రాక్టు తరగతి | పని పూర్తి చేయు కాలము |
|---|---|---|---|---|---|---|
| 1. | కొండపై మొదటి మలుపు సెక్యూరిటీ పాయింటు వద్ద కంట్రోల్ బ్లాస్టింగ్ ద్వారా కొండ రాయిని తొలగించుట. (ఫేస్-2) | 829500.00 | 8300.00 | 1300.00 | కంట్రోల్ బ్లాస్టింగ్ ద్వారా కొండ రాయిని తొలగించు పనియందు అనుభవము కలవారు. | 45 రోజులు |

శ్రీ సింహాద్రినాధుని కప్పస్తంభ ఆలింగనం ఇహలోక కోర్కెల సఫలం
శ్రీ సింహాద్రినాధుని అన్నప్రసాద విరాళం పరలోక పరమ పదం

**నిబంధనలు:**

1. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు తేది. 10-07-2019 నుండి 14-07-2019 సాయంత్రము గం.5:00 వరకు స్వీకరించబడును.
2. టెండరు షెడ్యూలు తేది. 15-07-2019 ఉ.10 గం నుండి 17-07-2019 మ.గం.01.00 వరకు పొందవచ్చును.
3. సీల్డు టెండర్లు తేది. 17-07-2019 ఉ.10.00 గం నుండి సా. గం. 3.00 వరకు స్వీకరించబడును. మరియు అదేరోజు సాయంత్రం 3.30 గం.లకు హాజరు అయిన టెండరుదార్లు సమక్షంలో కాని లేదా వారి అథరైజ్డ్ ఏజెంట్లు సమక్షములో తెరుపబడును.
4. కంట్రోల్ బ్లాస్టింగ్ పని యందు లైసెన్సు కలిగి ఉండవలెను మరియు ఆ పని యందు అనుభవము కలిగి ఉండవలెను.
5. ఇతర వివరములకు ఈ కార్యలయమునందు లేదా ఫోన్ నెం. 9618434343, 9618333388 ద్వారా సంప్రదించగలరు.

*(ప్రతి గురువారం జరుగు స్వర్ణపుష్పార్చన సేవలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కండి)*

సం/కె.రామచంద్రమోహన్
కార్యనిర్వాహణాధికారి

# విజయభాను

## సంపాదకీయం

### గాజుముక్కాట

ఒక తాగుబోతు. అర్ధరాత్రి బాగా తాగి సీసా రోడ్డుప్రక్క విసిరి పారేసాడు. తెల్లారేక ఒక కుర్రవాడు అటుపోతూ, పగిలిన సీసాలో ఒక గాజుముక్కను ఏరుకు ఇంటికివెళ్ళాడు. ఇంట్లో తిడితే బుద్ధిగా ఇంటిప్రక్క చెత్తకుప్పదగ్గర పడేశాడు. అది చూశాడు పక్కింటి మరో కుర్రవాడు. వీడు ఇటు తిరగగానే అలా వచ్చి ఆ గాజుముక్కని తీసుకోబోయాడు. అంతే వీడు మళ్ళీ ఇటు తిరిగాడు. ఇంకేముంది నాదంటే నాది అని కొట్లాట. అది ముదిరి పెద్దవాళ్ళ మధ్యకు పోయింది. ఎంతైనా ఇరుగుపొరుగు వాళ్ళుకదా! చివరికి ఒకామె చెయ్యీ నోరూ పారేసుకుని గాజుముక్క సంపాదించి కొడుకుతో లోపలికిపోయింది. ఇంకో ఆమె ఆవేశంలో, పాలవాడు తీసుకుపోతున్న పాలసీసాని విరగగొట్టి తనకొడుక్కి ఇంకో గాజుముక్క ఇచ్చి లోపలికి పోయింది. ఇద్దరు పిల్లలూ ఎంచక్కా గాజుముక్కలు బ్యాగుల్లో దోపుకుని స్కూలుకిపోయారు. కొద్దిరోజులలో అది దేశమంతటా వ్యాపించింది. ప్రజలనాడికి అనుగుణంగా అనేకమంది పోటీదార్లు నాణ్యమైన ఆ గాజుముక్కలు తమవే అని ప్రకటనలు మొదలుపెట్టారు. కొందరు కాస్తముందుకు వెళ్ళి వీటిపై పరిశోధనలను కూడా మొదలెట్టారు. వేరొకప్రక్క ఆ గాజుముక్క ఇంట్లో ఉంటే శుభకరమన్న నమ్మకం ఎలాగో వ్యాపించింది. స్కూలులో ఆరోజు క్లాసు జరుగుతున్నంతసేపూ ఈ గాజుముక్కలు అందరి చేతుల్లోనీ తిరిగాయి. ఆ మర్నాడు క్లాసులో ప్రతివాడి దగ్గరా ఒకొక్క గాజుముక్క. అందులో, మూడేళ్ళు డింకీలు కొట్టిన ఒక పెద్ద చిన్నపిల్లవాడు, తన గాజుముక్కే అన్నిటికన్నా మంచిదని ఒప్పించాడు. అంతే కాదు తనవాళ్ళందరికీ అలాంటి గాజుముక్కే తెచ్చుకోమని ఆజ్ఞ జారీ చేశాడు. తన స్నేహితులు అనడానికి అది గుర్తు అన్న మాట. అదిలేనివారందరూ శత్రువులన్నమాట. ఒక తండ్రి కొడుకు గోల భరించలేక, ఒక గాజు సీసాల కొట్టువాడిని బ్రతిమాలి అలాంటి గాజుముక్కే తయారు చేయించాడు. విషయాన్ని పసిగట్టిన ఆ కొట్టు వాడు, హుటాహుటిని అటువంటి అచ్చు ఒకటి తయారు చేయించి, కొన్ని గాజుముక్కలు ఆ స్కూలు దగ్గర అమ్మకం మొదలుపెట్టాడు. అలా అలా ఆ గాజుముక్క అన్ని స్కూళ్ళకూ విస్తరించింది. ఒక యువకుడు తన ప్రియురాలికి కానుక ఇద్దామనుకున్నాడు. ఈ ఆ గాజుముక్కని చూస్తే అతనికి ఒక చిలిపి ఆలోచన వచ్చింది. పెళ్ళయ్యాక తమకు పుట్టే పాపాయికోసం అని చెప్పి ఆ గాజుముక్క కానుకగా ఇచ్చి ప్రియురాలి మోముపై నునుసిగ్గులు చూడాలని అతడి ఊహ. ఆ విధంగా పిల్లలకు పరిమితమైన ఆ గాజుముక్క యువకులకు తాకింది. కొద్దిరోజులలో అది దేశమంతటా వ్యాపించింది. ప్రజలనాడికి అనుగుణంగా అనేకమంది పోటీదార్లు నాణ్యమైన ఆ గాజుముక్కలు తమవే అని ప్రకటనలు మొదలుపెట్టారు. కొందరు కాస్తముందుకు వెళ్ళి వీటిపై పరిశోధనలను కూడా మొదలెట్టారు. వేరొకప్రక్క ఆ గాజుముక్క ఇంట్లో ఉంటే శుభకరమన్న నమ్మకం ఎలాగో వ్యాపించింది. దానిపై వేరొకవిధంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఈలోగా ఒక చిత్రకారుడు శివుడు ఆ గాజుముక్కనుండి జారుతున్న విషాన్ని త్రాగుతున్నట్లు చిత్రించాడు. విష్ణువు అందరికీ అమృతాన్ని పంచాడని అయితే కేవలం దేవతలే సత్యాన్ని గ్రహించి ఆ గాజుముక్కతో త్రాగారని అందుకే అది పనిచేసిందని, రాక్షలుసు మామూలుగా త్రాగారని అందుకే పని చెయ్యలేదని ఒక స్వప్రకటిత వేదశ్శాస్త్ర పురాణేతిహాస రహస్య భేది అయిన ఉద్దండపండితుడు శెలవిచ్చారు. స్టార్ హొటళ్ళల్లో ఆ గాజుముక్కను కూడా చెంచాలతో పాటు పెట్టడం మొదలెట్టారు. అలా దైనందిన జీవితంలో ఆ గాజుముక్క భాగమైపోయింది. ఒక పిల్లవాడు నేను ఆ గాజుముక్కతో కాదు స్పూన్ తో తింటానని మారాం చేస్తున్నాడు. కోడలు తప్పంతా నాగరికత తెలియని అత్తామామలదేనని విసుక్కుంది. స్పూన్ వాడకూడదని చెప్పింది. ఆ కుర్రవాడు ఆ గాజుముక్కతో తింటూ ఉంటే కోసుకున్న పెదవిని చూపాడు. తన పిల్లవాడు ఇంత అప్రయోజకుడయ్యాడే అని ఆ మాతృహృదయం తల్లడిల్లి ఆ గాజుముక్కతో తినడానికి కోచింగ్ కి పంపింది. అలా అది ఒక విద్యావిషయకంగా మారింది. ఈలోగా చిన్నపిల్లలకు కోసుకోని ప్లాస్టిక్ అంచులున్న ఆ గాజుముక్కలను ఒక ప్రముఖ కంపెనీ విడుదలచేసింది. మార్కెట్లో కొన్ని పుస్తకాలు ఆ గాజుముక్క ఫేమిలీ పేక్ .. కుటుంబానికి ఒక వరం, 30 రోజులలో ఆగాజుముక్కతోతినడం , ఆ గాజుముక్కకు 100 ఉపయోగాలు , ఆ గాజుముక్కతో వంటచేసే విధానం, ఆ గాజుముక్కతో తినడం.. శాస్త్రీయ విశ్లేషణ, నా గాజుముక్క స్వీయ చరిత్ర , గాజుముక్కాట జాతీయ క్రీడ? మరొకప్రక్క ఆ గాజుముక్క అంచుల దగ్గర పరమాణువుల క్రియాశీలత పై ఒకరికి డాక్టరేట్ వచ్చింది. వాటి సాంద్రత, రంగుల ప్రభావం, ఆ ఆకారం యొక్క వైశిష్ట్యం మొదలైన అంశాలపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయ్.

## ప్రభుత్వాసుపత్రి వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్



సబ్బవరం : టిడిపి నాయకులకు రాజకీయ భవిష్యత్ ఉండదని పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి ఆవరణలో రూ.2 లక్షలు నిధులతో నిర్మించిన ట్రాన్స్ ఫార్మర్ ను మంగళవారంప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు లేని పోని రాజకీయాలు చేస్తున్నారన్నారు.మాపై బురద జల్లడమే ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. 15 రోజులకు ముందే నా సొంత నిధులతో ప్రభుత్వాసుపత్రిని స్వచ్ఛ్‌భారత్ చేపట్టి ప్రక్షాళన దిశగా తీసుకెళ్లామన్నారు. టిడిపి వారు 5 సంవత్సరాలలో చేయలేని కార్యక్రమాన్ని మేము 15 రోజులలో చేసి చూపించామన్నారు. ఇవి చూసి ఓర్వలేక మా కార్యకర్తలపై దాడికి దిగుతున్నారని ఆరోపించారు. గుల్లేపల్లి జంక్షన్ వద్ద అంతకాపల్లి మాజీ సర్పంచ్‌ను కారుతో ఢీ కొట్టారని చింతగట్ల దగ్గర మా కార్యకర్తను ఒకరిని తీవ్రంగా గాయపరిచారని అన్నారు. మేము తలచుకుంటే వారు ఏమీ చేయరని, అలాంటి నీచ రాజకీయాలు మా వైసిపి పార్టీ నాయకులకు గానీ కార్యకర్తలకు గానీ లేవని, ఇక టిడిపి రాజకీయ భవిష్యత్ ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, తుంపాల అప్పారావు, సబ్బవరపు ముత్యాలనాయుడు, కొటాన కోటయ్య, సబ్బవరపు నారాయణమూర్తి, వనం అచ్చెంనాయుడు, మోపాడ అప్పారావు, మండల సముద్రం,ధనిమిరెడ్డి శ్రీను, సబ్బవరపు సత్యనారాయణ, శరగడం రాము, వడ్డాది అప్పలరాజు, కాపుశెట్టి శ్రీను, ఉల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జోన్ స్టార్టప్స్ ఇండియా నెక్స్ట్ బిగ్ ఐడియా ఏడో ఎడిషన్ ప్రారంభం

### టెక్ స్టార్టప్స్ నుంచి దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం : ఇండియాలోని స్టార్టప్స్‌ను గుర్తించి తగిన సాంకేతిక సహాయం అందించడమే లక్ష్యంగా నెక్స్ట్ బిగ్ ఐడియా (ఎన్‌బీఐ) కృషి చేస్తోంది. ఎంపికైన స్టార్టప్స్ కు అంతర్జాతీయంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో భాగంగా దేశంలో అతిపెద్దదైన టెక్ ఎక్స్‌లేటర్స్ ముంబయికి చెందిన జోన్ స్టార్టప్స్ ఏడో విడత నెక్స్ట్ బిగ్ ఐడియా (ఎన్‌బీఐ) కాంటెస్ట్‌ను ప్రకటించింది. ఎన్‌బీఐ 2019 కోసం దేశవ్యాప్తంగా టెక్ స్టార్టప్స్ నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎన్‌బీఐలో ఉన్న స్టార్టప్స్, ఇంకుబేటర్స్, సహపనివారు, ఇన్వెస్టర్స్, పారిశ్రామిక వేత్తలు, ఇతర సంస్థలు దేశవ్యాప్తంగా 20 నగరాల్లో రోడ్డు షో నిర్వహించనున్నాయి. కొత్తగా వచ్చే స్టార్టప్స్ హబ్స్‌ను హైదరాబాద్, చెన్నయ్, వైజాగ్, నాగపూర్, భువనేశ్వర్, జైపూర్ తదితర నగరాల జోన్ స్టార్టప్స్ తో పోటీలు నిర్వహించనున్నారు. ఈ రోడ్డ షోలో పాల్గొనే కంపెనీలకు నార్త్ అమెరికన్ మార్కెట్ ప్రొడక్ట్స్‌ను అర్థం చేసుకనే అవకాశం కల్పించనున్నారు.

ఈ పోటీలో పాల్గొనే వారు 28 జూన్ 2019 నుంచి 30 ఆగస్టు 2019 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. విశాఖపట్నంలో ఈనెల 11న ఎన్‌బీఐ టీమ్ నాస్కామ్ 10000 వేర్‌హౌస్ దగ్గర ఈ ఈవెంట్ నిర్వహించనుంది.

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

### విద్యార్థులు బాగా చదువు కొని గిరిజన ప్రాంతంనకు మంచిపేరు తేవాలి : చెట్టి ఫాల్గుణ



అనంతగిరి : మండలం లోని బాలికల ఆశ్రమ పాఠశాల 1లో జరిగిన కార్యక్రమంలో అరకు లోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లా డుతూ గిరిజనప్రాంతంలో బాల బాలి కలకు నాణ్యమైన విద్య నందించేందుకు తమవంతు కృషి చేస్తానని అరకు లోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు మంగళవారం అనంతగిరి 1 బాలికల పాఠశాల లో 18మంది బాలికలకు సైకిల్లు పంపిణీ చేశారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతంలో గిరిజన పిల్లలు ఉన్నత చదువులకు అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని అలాగే సన్మానాలు, బొకేలకు, ఖర్చు చేసిన డబ్బులు తో పేద విద్యా ర్థులకు పుస్తకాలకు,పెన్నులకు, ఉపయోగిం చాలని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠ శాలలో చదవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్రావు, ఏటిడబ్ల్యూ సూర్యనారాయణ, హెచ్ మంచి మళ్ళీశ్వరి మాజీ సర్పంచ్ శెట్టి నీళవేణి, శెట్టి ఆనంద్, దూరు గంగన్నదొర, మాజీ మండలా ధ్యక్షులు శోభవీర భద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక వ్యక్తి ఒక మొక్క నాటాలి: జిల్లా కలెక్టర్ ఆదేశం

విజయనగరం : ప్రతిఒక్కరు ఒకమొక్క నాటాలని, అలాగే ప్రతి అధికారి...ప్రతి కార్యాలయంలో సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల సభ్యులు...ప్రతి ఇంటి వద్ద...అపార్ట్‌మెంట్లులో...ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి నగరాన్ని పచ్చదనంతో ఇంపాలని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి కలక్టరేట్ ఆవరణ నుంచే ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నామని అన్నారు. నాటిన మొక్కకు రక్షణ కల్పించాలని పెరిగే వాతావరణాన్ని ఇవ్వాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు సమాయత్తం కావాలని అన్నారు. మూడేళ్ళు వాటిని కాపాడితే అవిసజీవంగా ఉంచిన వారికి బంగారు పతకాన్ని కూడా లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జె.సి-2 సీతారామారావు, డిఆర్‌ఓ వెంకటరావు, డిఇఓ నాగమణి, ఎస్‌ఎస్‌ఓ కృష్ణమూర్తి, వ్యవసాయశాఖ జె.డి.అప్పలస్వామి, .నర్సింహులుడిఎంహెచ్ఓ డా.విజయలక్ష్మి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమకవియం

### 'సర్కార్ – సోగ్గాలు'

ఓరే నాయినా
ఎక్కడ్రా మీకు చాలలేదు
దాహం-దాహం అని చస్తున్నారు.
ఎక్కడ్రా మీకు చాలలేదు
ఆకలి-ఆకలి అని చస్తున్నారు.
సర్కార్ కొలవున్నోల్లారా
ఎక్కడ చూసినా! మీరేరా
సమ్మెలు - నిరాహారదీక్షలు
జీతభత్యాలు చాలవని..। ...ఓరే
మీ బ్రతుకు మాడా
మీ పొరుగు- ఇరుగోడు
ఎదుటోడు- ప్రక్కోడు
ఎలా బ్రతుకుచున్నారో .. చూస్తున్నారురా
అది చాలక - దొడ్డి దారిలో
మీ సంపాదనలు - చేయి చాపడాలు
మీ వెనుక ఎంత తిట్టి పోస్తున్నారో
ఆలోసించారురా
అటు చూడండిరా
కొండ మీద రాళ్లు కొట్టినోళ్లను
ఒక పూట తింటే -ఒక పూట పస్తునోళ్లను
అటు చూడండిరా
బహు అంతస్తులు నిర్మించే కూలీల,
ఆర్తనాథాలను ...॥ఓరే॥
అటు చూడండిరా
క్షణం... క్షణం గండంలా గడ్పే
ఆటో కార్మికుల ఆవేదనలను
అటు చూడండిరా
ప్రైవేట్ సంస్థలలో సగం ఆకలిలో
చస్తున్నోలను
సర్కార్ మడం త్రిప్పిన రోజువస్తే;
దిన కూలీల రేట్లు అధిక మొత్తం పెంచిన రోజువస్తే;
సర్కార్ కొలువులకు ఎగబాకర
కూలి పనులకు పోయినట్లు చేసే రోజువస్తే;
జీతభత్యాలు చాలవని... సర్కార్ కోలవోళ్లు
సమ్మెలు నిరాహారదీక్షలుండబోవు ఏరోజు
...॥ఓరే॥

... రచన :
ఎల్ సిద్ధు

## పంచాంగం

మాసం : ఆషాఢ; తిథి : అష్టమి ఉ7.08, నవమి తె.5.16;
చిత్ర రా.8.18; ఉ.శే.వ.6.39వ; రా.వ.1.40ల 3.12.

**మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది.

**మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు.

**కర్కాటకం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

**ధనుస్సు** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..





దొండపర్తి పరదేశమ్మ ఆలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, 15వ వార్డు 31, 44 వార్డుల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు వాసుపల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ మూర్తి, 31వ వార్డు నాగేంద్ర, లక్ష్మీ శివప్రసాద్, శంకరరావు, వెంకటేశ్వర రెడ్డి, చినరెహమాన్ తదితరులు పాల్గొన్నారు

## కలసి శ్రమిద్దాం- స్వచ్ఛవిశాఖ సాధిద్దాం

- విశాఖ ప్రజలకు గౌరవ ప్రదమైన జీవనం లక్ష్యంగా పనిచేద్దాం
- సిటిజెన్స్ ఫీడ్‌బ్యాక్ పై ప్రత్యేక శ్రద్ధ
- 2020 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు అమలు చేద్దాం
- బెస్ట్ ప్రాక్టీసెస్‌ను అమలు చేద్దాం
- స్వచ్ఛ భారత్ అంబాసిడర్లు వారికి నచ్చిన ప్రాంతాలను దత్తత తీసుకోవాలి
- కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం :- స్వచ్ఛ భారత్ అంబాసిడర్లు కలసి శ్రమించడం ద్వారా స్వచ్ఛ విశాఖ సాధించాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో స్వచ్ఛభారత్ ఆంబాసిడర్లతో మంగళవారం ఆమె సమావేశానికి అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ ప్రజలకు గౌరవ ప్రదమైన జీవనం లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రజల ఫీడ్‌బ్యాక్‌లో వెనుక బడటం వలన ఆశించిన ర్యాంక్ సాధించలేకపోయినట్లు తెలుసుకొని ఫీడ్ బ్యాక్‌కు ప్రాధాన్యతనివ్వనున్నట్లు పేర్కొన్నారు. 2020 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలను డాక్యుమెంటేషన్, బెస్ట్‌ప్రాక్టీసెస్ అమలు చేయడం ద్వారా ఉత్తమ ర్యాంక్ సాధన లక్ష్యంగా అంబాసిడర్లు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ర్యాంక్ సాధన, ప్రజలలో చైతన్యంతేవడానికి కొన్ని ప్రాంతాలను కేటాయించాలని కోరగా కేటాయించడం, ఉత్తర్వులు జారీ చేయడం అవసరం లేదని స్వచ్ఛ అంబాసిడర్లు వారికి దగ్గరలోని ప్రాంతాలను దత్తత తీసుకొని ప్రజలను చైతన్యం చేయడానికి, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావచ్చునని వెల్లడించారు.

సి.యం.ఓ.హెచ్ డా.ఎ.హేమంత్ స్వచ్ఛ సర్వేక్షణ్ అమలు, ర్యాంకుల సాధన అంశాలను వివరించారు. స్వచ్ఛ అంబాసిడర్స్ డా.కూటికుప్పల సూర్యారావు, ప్రొఫెసర్ యస్.బాలమోహన్‌దాస్, ప్రొఫెసర్ జి.యస్.ఎన్.రాజు, డా.షిరీన్ రెహమాన్, సాంబశివరావు, ఓ.నరేష్‌కుమార్, పి.ఎల్.కె మూర్తి, వి.వి.రమణమూర్తి, ఆనంద్, డా.ఏ.ఆదినారాయణ, డా.విశ్వేశ్వరరావు, ఉదయ్‌షిర్మాణి, జె.జె.వల్సరాజ్, టి.యస్.ఆర్ ప్రసాద్ తదితరులు వారి అనుభవాలు, సూచనలు, సలహాలు అందజేశారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## వామన, పరశురామ అలంకరణలో జగన్నాథస్వామివారు


వామన, పరశురామ అలంకరణలో జగన్నాథస్వామి వారు

చోడవరం : పట్టణంలోని బోళ్ళ వీధి రామాలయం ఇంద్ర జ్యుమ్నం లో జగన్నాథస్వామి దశావతారాలలో భాగంగా మంగళ వారం వామన, పరశురామ అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ అర్చకులు సుదర్శనం రామకృష్ణమా ఛార్యులు, సుదర్శనం సీతారామా ఛార్యులు ఆధ్వర్యంలో జగన్నాథ స్వామి వారికి విశేష అలంకరణలు, మండపానికి వివిధ పళ్లతో ప్రత్యేకంగా అలంకరించి అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు. పట్టణ వాసులతో పాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా నేడు శ్రీ రామ, శ్రీకృష్ణ అలంకరణలో దర్శనమివ్వనున్నట్లు అర్చకులు తెలిపారు.

## మెప్మా బజారు ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్


స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్

నర్సీపట్నం : మెప్మా ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన మెప్మా బజారును నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ డ్వాక్రా రుణాలు నాలుగు విడతలుగా మాఫి చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. మహిళలు ఆర్ధికంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహనరెడ్డి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మహిళలను ఆదుకొనేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్దంగా ఉందన్నారు. అనంతరం మెప్మా ఉద్యోగులకు జీతాలు పెంచారని దివంగత ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రవి బాబు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, మెప్మా రవి, సిబ్బంది, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**సర్టిఫికేట్ పోయినది**

పోతల సురేష్ అను నేను ఈ నెల 2వ తేదీన మధురవాడ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వెళుతుండగా మార్గమధ్యలో నాయొక్క 10వ తరగతి సర్టిఫికేట్ పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

Potala Suresh
S/o Potala Nikhel
Block No. SF-8, Vambay Colony,
Madhurawada, Kommadi,
Visakhapatnam-530048
Cell No. 98495 82396

**మార్కులలిస్టు పడిపోయినది**

యానాం త్యాగరాయ వీధికి చెందిన ఉంగరాల విజయలక్ష్మి, D/o. ఉంగరాల జివివి సత్యనారాయణ కు చెందిన బిఎస్సీ 2వ సెమిస్టర్ మార్కుల లిస్టు రిజిస్టర్ నెం. 13సిహెచ్0318 పడిపోయినది. ఈ నెల 5వ తేదీన ఇంటివద్ద నుండి ఎస్ఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళుతుండగా హైస్కూలు రోడ్డు మార్గంలో పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

ఉంగరాల విజయలక్ష్మి
D/o. ఉంగరాల జివివి సత్యనారాయణ
డోర్ నెం. 3-4-114,
త్యాగరాయ వీధి,
యానాం
సెల్ నెం : 7659810523
9492534615

## ఆశీల వేలం 11కు వాయిదా

విజయనగరం : రోడ్డు మార్జిన్‌లో తోపుడు బండ్లు, చిరు వర్తకుల వద్ద ఆశీలు వసూళ్లు, మేకల కమేలా వద్ద ఆశీలు వసూలు చేయుటకు మంగళవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద వేలం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలంలో పాల్గొనడానికి వ్యాపారులెవ్వరూ ముందుకు రాకపోవడంతో వేలం కార్యక్రమాన్ని ఈనెల 11వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ కనక మహాలక్ష్మి ప్రకటించారు.

**IN THE HON'BLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**O.S. 285 / 2018**

Between :
Sri Madatala Subba Reddy ...Plaintiff
And
Sri Gogada Krishnaveni and others ....Defendants

**NOTICE**

To,
DEFENDANTS No. 3, 4 & 5:
D-3: **Gogada Jyothi**, D/o. Late G. Satyanarayana, R/at. D.No.12-187, RRV Puram, Krishna Nagar, Visakhapatnam.
D-4: **Poripireddy Aruna**, D/o. Late G. Satyanarayana, R/at. D.No.9-339/3, Narasimha Nagar, Gopalapatnam, Visakhapatnam.
D-5: **Ganta Narasinga Rao**, S/o. Balaramaswamy, R/at. Qtr. No. 333B, Sector-3, Ukkunagaram, Visakhapatnam-32.

The above suit is filed against you and others by the plaintiff for declaration of his title of the schedule property and for recovery of vacant possession of the same. The above matter stands posted to **26-07-2019** for your appearance. You are therefore required to be present before the above said Court on that day by **10:30 A.M** personally or through your Advocate filing which the matter will be decided in your absence.

**B. KUSUMA SREE**, Advocate
47-11-13, Dwarakanagar, Visakhapatnam.
Cell: 9948165556

# బైక్, ఆటో బోల్తా : ఇద్దరి మృతి, 5గురికి గాయాలు


మృతుడు మొట్టకం ప్రసాద్ (28)


ప్రమాదంలో బోల్తా పడిన ఆటో


మృతుడు వంతల బలరాం(55)

కొయ్యూరు : మండలంలోని చింతవానిపాలెం ఘాట్‌రోడ్డులో ఆటోను ఓవరేటేక్ చేయబోగా బైక్ లోయలో పడిపోయి ఒకరు మృతి చెందగా ఆటో పల్టీ కొట్టి మరొకరు చనిపోయారు. వివరాలు యిలా వున్నాయి... మంగళవారం ఉదయం చింతవానిపాలెం నుండి కొయ్యూరుకు ప్రయాణికులతో వస్తున్న ఆటో ఘాటీ దిగుతుండగా వెనుక నుంచి బాలరోయల సమీపంలోని నూకరాయి తోట నుండి ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వస్తూ ఘాట్ రోడ్డు పక్క పక్కగా ఆటో, బైక్ వెళ్తూ ఆటోను తప్పించబోయి, అదుపుతప్పి బైక్ లోయలో పడిపోయినది. బైక్‌పై ఉన్న వంతల బలరాం (55) అక్కడికక్కడే లోయలో పడి మృతి చెందాడు. బైక్‌పై వున్న మరో ఇద్దరు, రోడ్డుపై పడి గాయాల పాలయ్యారు. అయితే ఆటో కూడా పల్టీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న మొట్టకం ప్రసాద్ (28) తీవ్ర గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని రాగా వెంటనే మృతి చెందాడు. ఆటోలో వున్న మిగిలిన వారు మెరుగైన వైద్యం కోసం ఏరియా ఆసుపత్రి నర్సీపట్నం తరలించారు.

కొయ్యూరు ఎస్ఐ రెడ్డి అసిరితాత కేసు నమోదు చేసి, సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ఇరువురి మృత దేహాలను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలంచారు.

# మా ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసింది

### పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్



సబ్బవరం : మా ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పేర్కొన్నారు. రాజశేఖర్‌రెడ్డి జయంతి ఉత్సవాల్లో భాగంగా రాజన్న బడి బాట కార్యక్రమం మంగళవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ మా వైసిపి ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఫీజు రియంబర్స్‌మెంట్‌తో ఆనాడు విద్యార్థులు ఉన్నత విద్యలో ఉత్తీర్ణులై ఎందరో డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారన్నారు. నేటి ప్రభుత్వం కూడా నవరత్న పథకాల్లో భాగంగా ఫీజు రియంబర్స్‌మెంట్,అమ్మఒడి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్థులు ఫీజు లేకుండా ఉన్నత విద్యను అభ్యసించి తద్వారా ఉద్యోగాలు పొందాలని విద్యార్థులను కోరారు. నిరుపేదలైన వారికి ఇది ఉపయోగిస్తుంది. 10వ తరగతిలో 5గురికి ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను అధీప్‌రాజ్ సొంత నిధులతో చదివిస్తారని విద్యార్థులకు హామీ ఇచ్చారు. 30వేల రూపాయలు విలువ చేసే బాల్స్‌ను తన సొంత నిధులతో పంపిణీ చేసారు. అనంతరం 9, 10వ తరగతి విద్యార్థులకు మండలంలోని తవ్వవానిపాలెం, ఆరిపాక, మల్లునాయుడుపాలెం, సబ్బవరం హైస్కూల్ విద్యార్థినిలకు 115 సైకిళ్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, తుంపాల అప్పారావు, కొటానకోటయ్య, గొర్లె అచ్చెంనాయుడు, సబ్బవరపు ముత్యాల నాయుడు, ఎస్ నారాయణమూర్తి, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) కర్రి బాబు, మండల సముద్రం, ధనిమిరెడ్డి శ్రీను, అధికార్లు ఎంఈఓ మధుమూర్తి ఉపాధ్యాయ ప్రతినిధి బి.వి రమణ, ఉపాధ్యాయులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### హూదూద్ తుఫాన్లో..బోట్లు కోల్పోయిన.. రెండు నిరుపేద మత్స్యకార కుటుంబాలకు..

## రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే వాసుపల్లి

### ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా కృషిచేస్తానని భరోషా



విశాఖపట్నం : విశాఖ, దక్షిణం, హూదూద్ తుఫాన్లో..బోట్లు కోల్పోయి దయనీయస్థితిలో.. జీవనం సాగిస్తున్న..రెండునిరుపేద మత్యకార కుటుంబాలకు...ఎమ్మెల్యే వాసుపల్లిగణేష్కుమార్ అండగా నిలిచారు. ఒక్కో కుటుంబానికి..స్వంత. నిధులనుంచి.. ఐదువేలరూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. ఆందోళన చెందవద్దని ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా.. కృషి చేస్తానని భరోషా ఇచ్చారు. మత్స్య కారులుగరికినయల్లాజీ, పిహెచ్. పవన్ సూర్యలు చేపలవేట సాగించి కుటుంబాలను పోషించు కుండేవారు. హూదూద్ తుఫాన్లో ఇద్దరు బోట్లు కోల్పోయారు. అప్పటి నుంచి వారి కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. నిత్యావసర వస్తువులకు కూడా ఇబ్బందులుపడే దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ రెండు కుటుంబాల దయనీయ పరిస్థితి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వారికి అండగా నిలి చారు. అప్పటినుంచి వారికి ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ రోజు కూడా వారికి చెరో ఐదువేలరూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు.ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా కృషి చేస్తానని భరోషా ఇచ్చారు. ఏడి లక్ష్మణరావు, పిసి అప్పారావు, మున్మంబాలాజీ, కాసారాపువాసు, వాసు పాల్గొన్నారు.

# వార్డుల వారీగా బీజేపీ ని బలోపేతం చేయాలి

### ఉత్తర నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు



కంచరపాలెం : రాబోవు కార్పొరేషన్ ఎన్నికల లోపు నగరంలో బారతీయ జనతా పార్టీ ని బలోపెతం చేయాలని ఉత్తర నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈమేరకు జీవీఎంసీ 40వ వార్డు పరిధి మర్రి పాలెం ప్రధాన రహదారి సమీపంలో మంగళవారం ఉదయం చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సమక్షంలో పలువురు స్థానిక ప్రజలు సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గడచిన ఐదేళ్లలో అవినీతి రహిత పాలనను ప్రజలకు అందించామని ఎక్కువశాతం నియోజక వర్గం పరిదిలో మౌలిక వసతులకు పెద్ద పేట వేశామన్నారు. నిత్యం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడం జరిగిందన్నారు. అవినీతి రహిత పాలన బారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని ప్రజలు త్వరలో జరగనున్న కొర్పొరేషన్ ఎన్నికల్లో బారతీయ జనతా పార్టీ కి అవకాశం కల్పించాలని ఈసందర్భంగా ఆయన కోరారు. కార్య క్రమంలో బీజేపీ వార్డు సీనియర్ నాయకులు కాళ్ళ ఆదిబాబు, శంకరరావు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోర్ట్ పరిసరాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



విశాఖపట్నం : పోర్ట్ ట్రస్ట్ సామాజిక బాధ్యతలో భాగంగా పోర్ట్ పరిసరాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్ ను శనివారం పంపిణీ చేసింది. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ రీసెర్చ్ అండ్ ప్లానింగ్ జాయింట్ డైరెక్టర్ కే.రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో అర్ సి ఎల్ కేథడ్రాల్ యూపీ స్కూల్, ఫోర్ట్ కేథలిక్ గర్ల్స్ హై స్కూల్, సెయింట్ అలోసియాస్ స్కూల్, గవర్నమెంట్ హైస్కూల్ లలో పుస్తకాలు బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో పోర్ట్ విభాగధి పతులు, ఉన్నతాధికారులు, అధికారులు స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 24 పంచాయతీల వాలంటీర్లకు 11వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంటర్వ్యూలు

అనంతగిరి : మండలంలో 24 పంచాయతీల వాలంటీర్లకు 11వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంటర్వ్యూలు జరుగునని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ తెలిపారు, ఇందుకు సంబంధించిన వివరాలు, 11వ తేదీ న అనంతగిరి మండలం భీంపోలు, బొర్ర ,12వ తేదీన చిలకల గెడ్డ, గుమ్మ, 15వ తేదీన గుమ్మ కోట,జీన బాడు, గరుగుబిల్లి 16వ తేదీన కాశీపట్నం కి వర్ల ఎం ఆర్ పురం, 17వ తేదీన కొండిబ, పెదకోట, 18 వ తేదీన, కొత్తూరు కోనాపురం రొంపల్లి, 19 తేదీన లొంగుపర్తి, పెద్ద బిడ్డ 20వ తేదీన పినకోట టోకురు, 22వ తేదీన పైనంపాడు, వాలాసి 23వ తేదీన వేంగడ, ఎగువ శోభ, పంచాయతీలలో గ్రామ వాలంటీర్లకు ధరఖాస్తులు చేసుకున్న యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆ తేదీలలో దరఖాస్తు చేసుకున్న వారందరూ ఒరిజినల్ సర్టిఫికేట్లుతో హాజరుకావాలని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.వి.వి.కుమార్ తెలిపారు.

## మృతి చెందిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలి

### బస్ ప్రమాదం పై సీతారాం దిగ్భ్రాంతి



అనకాపల్లి : పాడేరు ఘాటు రోడ్డు లో జరిగిన బస్ ప్రమాదం పై జై అనకాపల్లి సేన నాయకుడు కొణతాల సీతా రాం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఢిల్లీ లో ఉన్న ఆయన ప్రమాదం ఘటనా సమాచారం తెలుసుకుని ఫోన్ లో బాధితుల ను పరామర్శించారు. అనంతరం ఫోన్ లో విలేకరులతో మాట్లాడుతూ మజ్జి గైరమ్మ దర్శనానికి వెళ్తూ దురద ృష్టవశాత్తు జరిగిన ఈ ఘటన బాధాకరం అన్నారు. మ ృతి చెందిన ముగ్గురు మహిళ ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులను మెరుగ్కైన వ్కైద్యం అందించాలని స్థానిక ఎమ్మెల్యే ను కోరారు. అనకాపల్లి సేన సైనికులు బాధితులకు సహాయ సహ కార లు అందించాలని, మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని కోరారు.



## వరి నారుమడి వేసే ముందు విత్తనశుద్ధి తప్పనిసరి

గొలుగొండ : వరి నారుమడి వేసే ముందు విత్తనశుద్ధి తప్పనిసరి అని గొలుగొండ వ్యవసాయాధికారి టి.మధుసూధనరావు అన్నారు. మంగళవారం ఎఎల్‌పురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా వరి నారు మడి వేసే ముందు విత్తనశుద్ధి చేయాలన్నార. అది సూడోమొనస్ 8 గ్రాములు కేజి విత్తనాలకు బాగా పట్టించి శుద్ధి చేసుకొని నారు వేసుకోవాలని సూచించారు. పంట బీమా పథకం రైతులు మీ సేవకు వెళ్లి ఫోరంను ఒక రూపాయి చెల్లించి బీమాను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సిహెచ్.భాస్కరనాయుడు, వ్యవసాయ విస్తరణాధికారి వివిఎస్.సురేష్‌కృష్ణ, ఎంపిఇఒ కుమారి, రైతులు పాల్గొన్నారు.

# నూకాంభికాను దర్శించుకున్న మంత్రి బొత్స





అనకాపల్లి : నూకాంబిక అమ్మవారిని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్తిబాబు మంగళవారం దర్శించుకున్నారు. బొత్స తన సతీమణి ఝాన్సీరాణితో కలిసి అమ్మవారి ఆలయానికి విచ్చేసారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు కావడంతో అమ్మవారిని దర్శించుకుని తరించారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకలు, అభిమానులు, ముందుగా ఘనస్వాగతం పలికారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి దాడి వీరభద్రరావు అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ వైసిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజవర్గం పరిశీలకులు దాడి రత్నాకర్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, బొత్స సత్తిబాబు కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలో బొత్స సత్తిబాబు చేత కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసారు. నూకాంబిక ఆలయ సహాయ కమీషనర్ సుజాత బొత్స దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేసారు.

## సింహాద్రినాధున్ని దర్శించుకున్న శివానందలహరి స్వామీజీ



సింహాచలం :శ్రీ వరాహాలక్ష్మీనారసింహస్వామి వారిని అరుణాచలం అన్నపూర్ణ ఆశ్రమం స్వామీజీ శ్రీ శివానందలహరి స్వామీజీ మంగళవారం నాడు స్వామివారిని దర్శించుకున్నారు . వీరికి ఆలయ అధికారులు సాదరస్వాగతం పలుకగా తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. స్వామివారికి తమగోత్రనా మాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహాయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.

## జగన్ మాట తప్పారు : ఎమ్మెల్సీ అశోక్‌బాబు

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐఆర్) విషయంలో సీఎం జగన్ ఇచ్చిన మాట తప్పారని తెదేపా ఎమ్మెల్సీ అశోక్ బాబు ఆరోపించారు. జులై 1నుంచి మాత్రమే 27శాతం మధ్యంతర భృతి ఇస్తామని చెప్పడం ఉద్యోగులను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఉద్యోగులు కోరుకున్నది వేతన సవరణే తప్ప మధ్యంతర భృతి కాదని చెప్పారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఏప్రిల్ నుంచి జూలై మధ్య పదవీ విరమణ చేసిన వారికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేయటాన్ని అశోక్ బాబు తప్పుబట్టారు.

## న్యాయవాదుల సంక్షేమానికి వంద కోట్లు బార్ కౌన్సిల్ సభ్యులకు ముఖ్యమంత్రి హామీ



కాకినాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని న్యాయవాదుల సంక్షేమానికి రూ.100 కోట్లలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహనరెడ్డి కాకినాడ బార్ కౌన్సిల్ సభ్యులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిని మర్యాద పూర్వకంగా అమరావతిలో కలుసుకున్న బార్ కౌన్సిల్ సభ్యులకు ఈ హామీ ఇచ్చారు. న్యాయవాదుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి బార్ కౌన్సిల్ సభ్యులు తీసుకురావడంతో ....వాటి పట్ల సానుకూలంగా స్పందించిన జగన్ మోహన రెడ్డి న్యాయవాదుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ మేరకు ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు(కాకినాడ) నరహరిశెట్టి రవి కృష్ణ, బార్ కౌన్సిల్ సభ్యులు(రాజమహేంద్రవరం) ముప్పాళ్ళ సుబ్బారావు వెల్లడించారు.న్యాయవాదులకు హెల్త్ కార్డులు ,ఇన్సూరెన్స్ ఇవ్వాలని,కొత్తగా న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వారికి గౌరవ వేతనం రూ.5వేలు ఇవ్వాలని కౌన్సిల్ సభ్యులు ప్రతి పాదించారు.అంతేకాకుండా న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,నోటరీలు రెన్యూవల్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలతో పాటు, తాను పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలనులను తప్పకుండా అమలు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్టు బార్ కౌన్సిల్ సభ్యులు తెలిపారు.

## నూరు శాతం ఫీజు రాయితీ ఖచ్చితలంగా అమలు చేయండి : ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి



కాకినాడ / పెదపూడి: పాత్రికేయుల పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో నూరుశాతం ఫీజు రాయితీ ఉత్తర్వులను పక్కాగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహంను పెదపూడి మండలం రామేశ్వరంలో అనపర్తి ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, పెదపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు వల్లూరి సత్యనారాయణ,ఉండ్రు సత్యనారాయణ కలిసి వినతిపత్రం సమర్పించారు. పాత్రికేయుల పిల్లలకు 100శాతం ఫీజు రాయితీ అమలు చేసేలా పాఠశాల యాజమాన్యాలకు తగిన ఆదేశాలు ఇవ్వాలని అనపర్తి ఎమ్మెల్యే డా.సూర్యనారాయణ రెడ్డి సూచించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ తరపున ఇప్పటికే జిల్లా కలెక్టర్‌ను కలిసి నూరు శాతం ఫీజు అయితే అమలు జరిగేలా తీసుకోవాలని కోరినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం డీఈవోకు వివరించారు.

ఈ సందర్భంగా డీఈఓ అబ్రహం మాట్లాడుతూ వంద శాతం రాయితీ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎక్కడైనా, ఏ పాఠశాల అయినా అంగీకరించకపోతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ నెల 12వ తేదీన జిల్లాలోని అన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ మురళీధర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారని ఆ సమావేశంలో అందరికీ తగిన ఆదేశాలు కలెక్టర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కలిసిన వారిలో ఫెడరేషన్ సభ్యులు వారణాసి శ్రీనివాసరావు ,వాసన్ శెట్టి సూరి బాబు,సత్య, శ్రీను,రాధాకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయునికి సత్కారం

## పర్యావరణ శాస్త్ర విభాగంలో రిజిస్ట్రార్ భైరాగి రెడ్డికి సన్మానం





విశాఖపట్నం: ఆత్మీయునికి ఉన్నత పదవి రావడంతో పులకించారు. తమ సహచరుని ఆత్మీయంగా సత్కరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య టి.భైరాగి రెడ్డిని పర్యావరణ శాస్త్ర విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

విభాగ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు మాట్లాడుతూ సమర్ధత కలిగిన వ్యక్తికి సమర్ధవంతమైన పదవి లభించిందన్నారు. విభాగాలను సమస్యల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. రిజిస్ట్రార్‌గా నియమితులైన సందర్భంగా సత్కరించారు.

విభాగాధిపతి ఆచార్య పి.వి.వి.ప్రసాద రావు మాట్లాడుతూ నిరాడంబరంగా ఉంటూ, చిరునవ్వుతో అందరికీ సహాయం చేసే మా సహ ఆచార్యుడు భైరాగి రెడ్డికి ఉన్నత పదవి లభించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఏ.జె సాల్మన్ రాజు, ఆచార్య హేమలత, ఆచార్య యు.షమీమ్, ఆచార్య రాఘవారావు, ఆచార్య అన్నపూర్ణ, విశ్రాంత ఆచార్యులు ఇ.ఉదయ భాస్కర రెడ్డి తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో ఏయూఇయూ అద్యక్షుడు జి.రవికుమార్, విభాగ సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆచార్య టి.భైరాగిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆచార్య భైరాగిరెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధికి, విభాగ వికాసానికి పూర్తిస్థాయిలో కృషిచేస్తామన్నారు. తనను అభినందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓపెన్ ప్రవేశాలకు స్వాగతం

### - ఆగస్టు నెలాఖరు వరకు గడువు -కో-ఆర్డినేటర్ జనార్ధన్



కాకినాడ : ఆంధ్రప్రదేశ్ ఓపెన్ పాఠశాలలో ప్రవేశాలకు ఆగస్టు నెలాఖరు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం, ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ కొమ్మన జనార్ధన్‌రావు తెలిపారు. ఈ ఏడాది ఓపెన్ పాఠశాల విద్యా సంవత్సరానికిగాను పదో తరగతి ఇంటర్మీడియట్‌లలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వచ్చే ఏడాది మే నెలలో పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రతి ఆదివారం కాంటాక్ట్ ప్రోగ్రామ్ పేరిట నిపుణులతో ఉచితంగా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని వారు వెల్లడించారు. దరఖాస్తు చేయ గోరువారు మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను పంపుకోవచ్చు అన్నారు. అదే సమయంలో మీ-సేవ కేంద్రాల్లోనే ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు. ఒకవేళ వివరాల కోసం అవగాహన కోసం ఓపెన్ పాఠశాల విభాగాన్ని సందర్శించవచ్చునన్నారు. పదో తరగతి ఓపెన్ స్కూల్‌లో పాసైన విద్యార్థులు లేదా రెగ్యులర్ పాఠశాలలో చదివిన పదో తరగతి విద్యార్థులు ఇంటర్నెట్ చదివేందుకు అర్హులన్నారు. అయితే ఇంటర్మీడియట్ రూల్ ప్రకారంగా ఇంటర్ పరీక్షలు రెండు సంవత్సరాలు ఉంటాయన్నారు. ఒకవేళ పదో తరగతి పాస్ అయి ఒక ఏడాది గడువు వ్యర్థంగా గడిపిన విద్యార్థులు ఇంటర్ మీడియట్ పరీక్షలను ఒకేసారి రాయవచ్చునన్నారు.

# వైసీపీ వర్గీయుల దాడులను అరికట్టాలి

## మాజీ హోంమంత్రి చినరాజప్ప



విశాఖ సిటీ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టాక ప్రతిపక్షమైన టీడీపీ వర్గీయులపై ప్రత్యక్ష దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మాజీ హోంమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ విధివిధానాలు మున్ముందు పార్టీ అభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన చర్యలుపై పార్టీ శ్రేణులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా భయానక వాతావరణం కనబడుతోందని, కుట్రలు కుతంత్రాలతో తమ పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు అరాచకాలు సృష్టిస్తున్నారని తెలియజేశారు. ఇందుకు ఉదాహరణగా ఇటీవల కాలంలో పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలంలో టీడీపీ శ్రేణులపై జరిగిన దాడులే నిదర్శనమన్నారు. అధికార బలంతో, పోలీసుల అండదండలతోనే ఈ దాడులు చేస్తున్నారని చినరాజప్ప విమర్శించారు. రాబోవు రోజుల్లో మహానగరంలో పార్టీ అభివృద్ధి కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, రానున్న గ్రేటర్ ఎన్నికల్లో తెలుగుదేశం సత్తా చాటి గ్రేటర్ పీఠాన్ని కైవశం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుజయ కృష్ణ రంగారావు, విశాఖ నగర అధ్యక్షుడు ఎస్.కె. రెహమాన్, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పీఎంపీ కన్వీనర్‌గా ఏడుకొండలు



కాకినాడ : స్థానిక గాంధీభవన్‌లో పీఎంపీ అసోసియేషన్ నగరశాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం సోమవారం ఉదయం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కోశాధికారి తోరాడ ప్రభాకరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంపీల సమస్యలపై సమిష్టి కృషి చేయాలన్నారు. అలాగే ఇప్పటి వరకు కొనసాగిన నగర శాఖ కమిటీని రద్దు చేస్తూ తీర్మాణం చేసారు. అసోసియేషన్ కార్యకలాపాల నిర్వహణ నిమిత్తం కన్వీనర్‌గా సిహెచ్.ఏడుకొండలు,కో-కన్వీనర్‌గా కె.తాతారావు, కె.శ్రీనివాసరావులను నియమించారు.

3 నెలల అనంతరం అసోసియేషన్ నగర శాఖ కమిటీ ఎన్నిక నిర్వహించాలని తీర్మానించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కెఎస్ఎన్ బాబు,కార్యదర్శి గంగుమళ్ళ రాంబాబు,ఉపాధ్యక్షులు కె.ప్రసాద్,వివిధ మండలాల అధ్యక్ష ,కార్యదర్శులు, అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

భీమునిపట్నం : మధ్యాహ్న భోజనపథకం స్వచ్ఛంద సంస్థ కు అప్పగించరాదనీ ఎ.పి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ పథకంను ప్రైవేట్ సంస్థల కు అప్పగించాలనే ఉద్దేశ్యం తో మొత్తం స్కూల్స్ ను నవప్రయాస,ఏక్తాశక్తి,అక్షయపాత్ర,ఇస్కాన్ సంస్థల కు ఇచ్చేందుకు ప్రణాళికలు

సంస్థల ను రద్దు చేస్తామనీ హామీఇచ్చారనీ తెలిపారు. కానీ ఆయన పదవి లోకి వచ్చిన వెంటనే మధ్యాహ్న భోజన పథకంను అక్షయపాత్రకు ఇవ్వనున్నట్లు ప్రకటించారనీ తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ను మరచి ప్రైవేట్ సంస్థల కు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ను వెనక్కి తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వమే పథకాన్ని నిర్వహించాలనీ, ప్రతీనెల 5వతేదీ లోపే బిల్లులు,వేతనాలు

## ప్రజాసేవకే నాజీవితం అంకితం:ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ: ప్రజాసేవకే తన జీవితం అంకితమని కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే జన్మదినం సందర్భం,క్రైస్తవ సంఘాల నాయకులు ,ఉద్యోగులు ఎమ్మెల్యే ద్వారంపూడిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జీవితం ప్రజ సేవకే అంకితమని ...దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్.రాజశేఖరరెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి నాయకత్వంలో

# జల శక్తి అభియాన్‌ను పరిశీలించిన కేంద్ర బృందం




శ్రీకాకుళం: జిల్లాలో జరుగుతున్న జల శక్తి అభియాన్ కార్యక్రమాలను కేంద్ర బృందం పరిశీలించింది. ఇందులో భాగంగా మంగళ వారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జె నివాస్, సంబంధిత అధికారులతో సమావేశం అయింది. కేంద్ర బృందం అణు ఇంధన మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఏ ఆర్ సులే నేతృత్వంలో జిల్లాలో పరిశీలన చేసింది. అధికారుల సమావేశంలో జాయింట్ సెక్రటరీ సులే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జల పరిరక్షణకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం, మంచి తాగు నీరు, సాగు నీరు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జలవనరుల శాఖ, అటవీ శాఖ, సంబంధిత శాఖలు అన్ని సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. జలాల పరిరక్షణకు ఏ చిన్నఅవకాశాన్ని వదలరాదని ఆయన పేర్కొన్నారు. భూగర్భ జలాలలను పెంపొందించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. సామాజిక చైతన్యం తీసుకురావాలని తద్వారా భూగర్భ జలాలు, వర్షపు నీటి పరిరక్షణ చేపట్టాలని అన్నారు. దేశంలో 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో భూగర్భ జలాలు తక్కువగా ఉన్న 1593 బ్లాకులలో నీటి సంరక్షణ పనులను ఉద్యమ స్ఫూర్తితో చేపట్టుటకు చర్యలు చేపట్టిందని అన్నారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ జిల్లాలో చేపడుతున్న జల శక్తి అభియాన్ కార్యక్రమాలను కేంద్ర బృందానికి వివరించారు. జల శక్తి అభియాన్ సూచనల మేరకు మొదటి విడతలో జూలై 1వ తేదీ నుండి సెప్టెంబరు 9వ తేదీ వరకు జల సంరక్షణ చర్యలు చేపట్టుటకు అన్ని ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో లావేరు, రణస్థలం, జి సిగడాం మండలాల్లో సమస్యాత్మకంగా ఉందని ఆ మండలాల్లో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో వివిధ రకాల పనులను చేపడుతున్నామని వివరించారు. ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులను రూ.296 కోట్ల మేర వినియోగించుకోగలిగామని, ఈ ఏడాది పూర్తి స్థాయిలో వినియోగించుటకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో జల శక్తి అభియాన్ కు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. భూగర్భ నీటి పరిరక్షణ (జావతీఖెశీశ్రీఫ్ఖశీఅ్ఖఅఎం), ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. జల సంరక్షణలో భాగంగా సూక్ష్మ సాగునీటి పథకం ద్వారా డ్రిప్, తుంపర సేద్యాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 70 శాతం చిన్న సన్నకారు రైతులని వారందరిలో జల రక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. లావేరు మండలంలో భూగర్భ జలాల పరిస్థితి సమస్యాత్మకంగా ఉందని అన్నారు. జిల్లాలో రబీ కాలంలో ఆరుతడి పంటలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. యువజన సంఘాలను బలోపేతం చేసి గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టుటకు చర్యలు చేపట్టామని అన్నారు. పంట కుంటలు, కాంటూరు ట్రెంచ్, రాక్ ఫిల్ డామ్ లను చేపడుతున్నామని చెప్పారు. వాటర్ షెడ్ యాజమాన్యం క్రింద లూజ్ బౌల్డ్ స్ట్రక్చర్స్, చెక్ డామ్ లు, గాబియన్ స్ట్రక్చర్, చెక్ డామ్ లలో పూడికల తీత, చెక్ డామ్ లకు మరమ్మతులు, మరమ్మతులకు గురైన బావులను పూడిక తీత, కరకట్టల నిర్మాణం, పశు దానా పండించడం పనులను., బండ్ ప్లాంటేషన్, ఎవెన్యూ ప్లాంటెషన్, కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం, గుట్టలు, కొండలపై మొక్కలు నాటుట, ఉద్యానవన మొక్కలు నాటడం, నర్సరీలను పెంపకం చేపడుతున్నామని చెప్పారు. సాగునీటి కార్యక్రమాల్లో భాగంగా ఫీడర్ చానల్స్ ను పూడిక తీత పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

కేంద్ర బృందం సభ్యులు డా తిరుమలేష్ మాట్లాడుతూ నీటి పారుదల అంశాలను ముందుగా గుర్తించడం వలన జల సంరక్షణ అంశాలను చక్కగా అమలు చేయవచ్చని చెప్పారు. ఐసోటోప్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడం వలన నీటి ప్రవాహాలను, వాటి సాంద్రత వంటి అంశాలను పరిశీలించవచ్చని చెప్పారు. నదులు జలవనరులు భూగర్భ జలాల కలయిక వంటి అంశాలను గుర్తించి తగు నిర్మాణాలు చేపట్టడం వలన భూగర్భ జలవనరులను పెంపొందించడంతోపాటు నీటిలో గాఢతను తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు.

ఈ సమావేశంలో కేంద్ర బృందం అణు ఇంధన మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఏ ఆర్ సులే నేతృత్వంలో యువజన మంత్రిత్వ శాఖ ఉప కార్యదర్శి శివ ప్రతాప్ సింగ్ తోమర్, బార్క్ శాస్త్రవేత్త సౌమిత్రాకర్, జాతీయ జల అభివృద్ధి సంస్థ ఇ ఇ ఆర్ పి అహిర్వార్, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఉప కమీషనర్ వి.ఉషారాణి పాల్గొన్నారు. జిల్లా నీటియాజమాన్య సంస్థ హెచ్.కూర్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి ఏ.కళ్యాణ చక్రవర్తి, డివిజనల్ అటవీ అధికారులు బి.ధనుంజయ రావు, సి హెచ్ శాంతి స్వరూప్, వ్యవసాయ శాఖ పి డి రత్న కుమార్, సెట్ శ్రీ సి ఇ ఓ వివిఆర్ ఎస్ మూర్తి, మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు వివి కృష్ణ మూర్తి, పంచాయతీ రాజ్ ఎస్ ఇ కె. వేణుగోపాల్, జలవనరుల శాఖ ఎస్ ఇ బి.రాంబాబు, భూగర్భ జల శాఖ డి డి కె.శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ ఇ టి.శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు పి.లక్ష్మీ ప్రసాద్, సూక్ష్మ నీటిపారుదల పిడి ఏవిఎస్ వి జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

# 12న శ్రీ జగన్నాథునికి సంకీర్తనార్చన

విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ సాంస్కృతిక సంగీత సంస్థ మెలోడి క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు సిహెచ్.వి.సత్యన్నారాయణ, సంస్థ కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ సారథ్యంలో ఈ నెల 12వ తేదీ శు క్రవారం సాయంత్రం 6 గంటలకు మెయిన్‌రోడ్డు టర్నల్ చౌల్ట్రీ ప్రాంగణంలో శ్రీ జగన్నాథస్వామి వారి దశావతార మహోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కళావేదికపై శ్రీ జగన్నాథునికి సంకీర్తనార్చన పేరిట ప్రత్యేక భక్తి సంగీత విభావరిని నిర్వహించనున్నామని సంస్థ కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ భక్తిసంగీత విభావరికి ముఖ్యఅతిథిగా ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ హాజరవుతున్నారు. మెలోడి క్రియేటర్స్ సంస్థ సభ్యులు మరియు నగరానికి చెందిన ప్రముఖ గాయనీగాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నమాచార్య సంకీర్తనలు, వివిధ దేవతామూర్తుల భక్తిగీతాలను, శ్రీ రామదాసు సంకీర్తనలు ఆలపిస్తారు. కావున కళాభిమానులు, సంగీతాభిమానులు యావన్మంది పై కార్యక్రమంలో పాల్గొని శ్రీ జగన్నాథస్వామివారిని దర్శించుకొని భక్తి సంగీత విభావరిని జయప్రదం చేయమని కోరుచున్నాము.

# వినతుల స్వీకరణ



శ్రీకాకుళం : రాష్ట్ర దేవాదాయ శాఖ మరియు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాసుతో కలసి మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహము నందు వివిధ సామాజిక వర్గాల సంఘం నాయకులు నుండి మరియు వ్యక్తిగత వినతులను స్వీకరించారు. శాసన సభ్యులు కంబాల జోగులు మంత్రిని కలుసు కొని రాజాం నియోజకవర్గం సమస్యలు గురించి వివరించారు. అదేవిధంగా శాసన సభ్యురాలు విశ్వరాయి కళావతి మంత్రిని కలసి పాలకొండ నియోజక వర్గం సమస్యలు వివరిస్తూ పరిష్కరించాలని కోరారు. జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరుపున రాష్ట్ర అధ్యక్షు వినతి పత్రం సమర్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. వాటితోపాటు నాయిబ్రాహ్మణ కులస్తులకు 250 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, నాయిబ్రాహ్మణ కళాకారులకు 50 సంవత్సరాల వయస్సు వారికి పింఛను పొందే సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎమ్.వి. రమణ, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బొత్సకు జన్మదినశుభాకాంక్షలు తెలిపిన పెందుర్తి డైనిమిక్ ఎమ్మెల్యే అదీప్



పరవాడ : రాష్టమున్సిపల్ శాఖమంత్రి బొత్ససత్యనారాయణ జన్మదినం సందర్భంగా మంగళవారము తనస్వగ్రహంనుండి బయలుదేరి సత్యనారాయణస్వామిదర్శిన నిమిత్తం అన్నవరము బయలుదేరి వెళ్తుండగా మార్గమద్యలో లంకెలపాలెంజంక్షన్ వద్ద పెందుర్తియంగ్ డైనిమిక్ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,రాష్ట్రసెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు, జిల్లాప్రదానకార్యదర్శి చుక్కరాము నాయుడు, వైసిపిమండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు తథితర్లు కలిసి బొత్సకు జన్మదినశు భాకాంక్షలుతెలిపారు. ఈకార్యక్రమంలోచల్లాకనకారావు, ఇల్లపుప్రసాద్ ,పచ్చికోరరమణమూర్తి, సుందరపుఅప్పారావు, బొంఢిఅచ్చిబాబు, బురదరాజు, కూండ్రపుసితారామయ్య,వెన్నెల సన్యాశిరావు, బైలపూడిభగవాన్ జయరామ్ , తథితర్లు పాల్గోన్నారు.

## సత్యదేవుని సన్నిధిలో మంత్రి బొత్స కుటుంబ సభ్యులు పూజలు



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో రాష్ట్ర పురపాలక శాఖామంత్రి బొత్స. సత్యనారాయణ పుట్టిన రోజును పురస్కరించుకుని కుటుంబ సమేతంగా శ్రీ సత్యదేవుని వ్రతము ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈయన వెంట అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ.గుర్నాధరావు ఉన్నారు.వీరికి ఆలయ మర్యాదలతో దేవస్థానం ఈవో ఎంవి.సురేష్ బాబు,ఏసి ఈరంకి.జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు సూపరింటెం డెంట్ లు అనకాపల్లి.ప్రసాద్, గొల్లు.సత్యనారాయణ,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ తదితరులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.

అనంతరం ఈవో సురేష్ బాబు స్వామివారి ప్రసాదమును,స్వామివారి జపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత రాయుడు,ఆరై భాస్కర ప్రసాద్, సిఐ సన్యాసిరావు,అన్నవరం ఎస్సై మురళీమోహన్, తొండంగి ఎస్సై గోపాలకృష్ణ మరియు కాకినాడ పార్లమెంటరీ వైసీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు శెట్టిబత్తుల.కుమార్ రాజా,వైసీపీ టౌన్ అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు మరియు వైసీపీ నాయకులు కొండపల్లి. అప్పారావు, అల్లాడ.సూరిబాబు,దడాల.సతీష్, బివస్వీ.ప్రసాద్, బత్తుల.రవికుమార్, బొబ్బిలి. వెంకన్న, తాటిపాక.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాడిరైతుల శ్రేయస్సే హెరిటేజ్ డెయిరీ లక్ష్యం

మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : పాడిరైతుల శ్రేయస్సే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ పనిచేస్తుందని అచ్యుతాపురం శాఖ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు .మంగళవారం మండలంలో రామన్నపాలెం గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు పోసే 61 మంది పాడిరైతులకు 3 .25 లక్షల బోనస్ ను ఆయన చేతులు మీదుగా పంపిణి చేశారు .ఈ సందర్భంగా మేనేజర్ శేషు మాట్లాడుతూ సంవత్సరానికి రెండు సార్లు ప్రతి సంవత్సరం బోనస్ అందజేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో చిన్నరాము , డి రాము ,కిశోర్ , అప్పలనాయుడు ,కన్నంనాయుడు ,దేముడు తదితరులు ఉన్నా రు .

# ఇండియన్ బ్యాంక్ జిఎమ్ గీతం సందర్శన



సాగర్‌నగర్: ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకు ఇండియన్ బ్యాంక్ కార్యకలాపాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించడానికి నూతనంగా నియమితులైన ఫీల్డ్ జనరల్ మేనేజర్ సి.భారతి మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. గీతంతో అనుబంధం తమకు ప్రత్యేకమైనదని ఆయన పేర్కొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో గీతం అద్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ఇండియన్ బ్యాంక్ విద్యారుణాల మంజూరులో చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ సి.భారతిని సన్మానించారు.

కార్యక్రమంలో పాల్గొన్న గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గీతంలో ఫిన్‌టెక్ అకాడమి ద్వారా బ్యాంకింగ్ రంగానికి అవసరమైన సాంకేతిక నిపుణులను తయారు చేస్తున్నామని తెలిపారు.

దీనిపై స్పందించిన ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ సి.భారతి తమ బ్యాంక్ ఫిన్‌టెక్ కంపెనీలతో కలిసి పనిచేస్తోందని, గీతం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడానికి అవకాశాలు పరిశీలిస్తామన్నారు.

కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, గీతం చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎన్.వి.ఎన్. రాంమ్ సాయి, గీతం కార్యదర్శి బి.వి. మోహనరావు, కోశాధికారి బి.ఎస్.ఎస్.ఎస్.ఎన్. రాజు తదితరులు పాల్గోన్నారు.

## గ్రానైట్ తరలిస్తున్న లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

గొలుగొండ : పరిమితికి మించి లారీలతో గ్రానైట్ తరలిస్తున్న ఐదు లారీలను గొలుగొండ, కొయ్యూరు ప్రజలు మంగళవారం తెల్లవారుజామున అడ్డుకున్నారు. పరిమితికి మించి గ్రానైట్ లారీలను తరలిపోతుండటంతో చోద్యం, కంతారం, బాలారం, బకులూరు గ్రామాలకు చెందిన గ్రామస్థులు లారీలను అడ్డుకొని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు, కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్‌కు సమాచారం అందించారు. దీంతో గొలుగొండ ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఆనందరావు, కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి సంఘటన స్థలం వద్దకు చేరుకొని లారీలలో ఉన్న గ్రానైట్‌ను పరిశీలించారు.

# జర్నలిస్టుల సమస్యలు అసెంబ్లీలో చర్చించి ప్రత్యేక నిధులు కేటాయించాలి

## 100శాతం ఫీజురాయితీ ఉత్తర్వులు అమలు చేయాలి

### మంత్రి ముత్తంశెట్టికి లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ వినతి



విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈనెల 11 నుండి జరగబోవు అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి వాటి పరిష్కారానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతూ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు లోకల్‌న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్.ఎన్.ఎ) ప్రతినిధి బృందం ఆయన నివాసంలో కలసి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. నగరంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఈ ఏడాది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 100శాతం ఫీజురాయితీ కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన మెమో ఉత్తర్వులను చాలా పాఠశాలలు అమలు చేయటం లేదని ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. గత సంవత్సరం 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను కూడా కొందరు తప్ప మిగతా వారంతా అమలు చేయలేదని, దీనిపై డీఈవోకు ఫిర్యాదు చేయగా పూర్తిగా సమస్య పరిష్కారం కాలేదని చెప్పారు. విద్యార్థులను, పేరెంట్స్‌కు రకరకాలుగా వేధిస్తున్నారని మంత్రికి తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి 100% ఫీజురాయితీ అమలు కొరకు స్కూల్ యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా విద్యాశాఖాధికారితో మంగళవారం సాయంత్రం సర్క్యూట్‌హౌస్‌లో సమావేశంలో ఏర్పాటుచేశారు. అదేవిధంగా జర్నలిస్టులకు 300 చ.గజాల ఇళ్ళస్థలం, ఉచితంగా హెల్త్‌కార్డులు, నెలకు రూ.10వేల పెన్షన్, ఇన్సూరెన్స్ రెన్యూవల్, 100శాతం ఫీజురాయితీ కల్పిస్తూ ప్రభుత్వ జీవో తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

**కలెక్టర్ వినతి:**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళే నిమిత్తం మంగళవారం జిల్లా కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని లోకల్‌న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం అందజేశారు.

కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లలో జర్నలిస్టులకు 100శాతం ఫీజు రాయితీ ఉత్తర్వులు అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు, పెంచన్లు, స్థానిక పత్రికలకు తగినన్ని యాడ్స్, 100శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం జీవో తదితర డిమాండ్స్ కలిగిన వినతిపత్రాన్ని ప్రభుత్వానికి పంపించి పరిష్కారానికి కృషిచేస్తానని కలెక్టర్ చెప్పారు.

మంత్రిని, డీఈవోను కలిసిన అసోసియేషన్ బృందంలో కన్వీనర్ పి.సత్యనారాయణ, ప్రతినిధులు దవళేశ్వరపు రవికుమార్, దొండా రమేష్, పట్టెపు నాగేశ్వరరావు, శివప్రసాద్, రాజేంద్రప్రసాద్, దుంపల ప్రసాదరావు, హరి, శ్రీనివాస్, కృష్ణ, వొప్పంగి నాగేంద్రరావు, బి.నారాయణరావు, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పాలనలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు

### జగన్ 40 రోజుల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం

### అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్



మద్దిలపాలెం : గత ప్రభుత్వ టీడీపీ పాలనలో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ రాష్ట్రాన్ని అవినీతిమయం చేసిన ఘనత చంద్రబాబు నాయుడు, లోకేష్‌లకే దక్కుతుందని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ దుయ్యబట్టారు. మంగళవారం మద్దిలపాలెంలోని నగర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే అజెండాగా మాటతప్పని, మడమ తిప్పని వంశానికి చెందిన వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 40 రోజుల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమని స్తున్నారని అన్నారు. అధి

కారాన్ని చేజార్చు కున్నామనే బాధతో తండ్రీకొడుకులు ఇష్టమొచ్చినట్లు అవాకులు చవాకులు మాట్లాడు తున్నారని ఆయన విమర్శించారు.

ప్రజా సంక్షేమం కొరకు పాటుపడుతున్న జగన్‌మోహన్ రెడ్డిపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు.

చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో చేయలేని కార్యక్రమాలను జగన్ 40 రోజులలో చేసి చూపిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రొంగలి జగన్నాథం, రాష్ట్ర అదనపు కార్యదర్శి రవిరెడ్డి, శ్రీకాంత్ రాజు, కాళిందాసు రెడ్డి, శివకుమార్, సతీష్ వర్మ, ఆలీ మరియు పలు అనుబంధాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్నిచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న విశాఖ నగర వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు.

## జేసీ దృష్టికి అభివృద్ధి, పలు పెండింగ్ పనులు

**జాయింట్ కలెక్టర్ శివశంకర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు వాసుపల్లి, వెలగపూడి, గణబాబు**



విశాఖ సిటీః జిల్లా జాయింట్ కలెక్టర్ శివశంకర్‌ను ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణ బాబు, గణబాబు మర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియ జేశారు. అనంతరం నియోజక వర్గాల అభివృద్ధి, పలు ఫెండింగ్ పనుల గురించి ఆయనతో మాట్లాడారు.

# దేశాభివృద్ధి అంటే గుజరాత్ ఒక్కటేనా?

### న్యాయబద్ధమైన ఏపీ డిమాండ్లు తీర్చరా?

### లోక్‌సభలో కేంద్రం వైఖరిని తూర్పారబట్టిన రామ్మోహన్ నాయుడు



దిల్లీ: భాజపా పాలిత రాష్ట్రాలపైనే కేంద్రం ఆపేక్ష చూపడం ఎంతవరకు న్యాయమని తెదేపా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రశ్నించారు. దేశాభివృద్ధి అంటే గుజరాత్ ఒక్కటేనా? అంటూ దుయ్యబట్టారు. లోక్‌సభలో రామ్మోహన్ మాట్లాడారు. సమాఖ్య స్ఫూర్తి గురించి మాట్లాడే అర్హత మోదీ ప్రభుత్వానికి లేదన్నారు. విభజనతో నష్టపోయిన ఏపీకి న్యాయం చేయాలని ఎప్పటినుంచో తాము కోరుతున్నప్పటికీ పట్టించుకోకుండా తాజాగా గుజరాత్‌కు గిఫ్ట్ సిటీని ప్రతిపాదించారని మండిపడ్డారు. గుజరాత్ ఆదర్శ రాష్ట్రమని అందరికీ తెలుసన్నారు.

అభివృద్ధిలో ముందున్న ఆ రాష్ట్రంపైనే కేంద్రం ఆపేక్ష చూపిస్తోందని రామ్మోహన్ ఆరోపించారు. తాజాగా గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ సర్వీస్ సెంటర్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ప్రత్యేక పన్ను రాయితీలు కల్పిస్తున్నారన్నారు.

విభజనతో ఇబ్బందులు పడుతున్న ఏపీ వైపు కనీసం చూడకుండా.. న్యాయబద్ధమైన డిమాండ్లను తీర్చకుండా గుజరాత్‌కి మాత్రమే కేంద్రం అదనపు రాయితీలు, అదనపు నిధులు ఇస్తోందని దుయ్యబట్టారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు గుజరాత్‌కు పోటీగా నిలబడాలంటే ఎప్పటికీ సాధ్యం కాదని రామ్మోహన్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## మోదీ మాట నిలబెట్టుకోలేదు : వైకాపా ఎంపీ

దిల్లీ: ఆంధ్రప్రదేశ్ ప్రజలను కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని వైకాపాకు చెందిన రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ అన్నారు. ఏపీకి ప్రత్యేకహోదాపై ప్రధాని మోదీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని విమర్శించారు.

లోక్‌సభలో కేంద్రబడ్జెట్‌పై జరిగిన చర్చలో భరత్ మాట్లాడారు. 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోదీ తిరుపతి సభలో ఏపీకి ప్రత్యేకహోదా ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వేంకటేశ్వరస్వామి సాక్షిగా ఇచ్చిన హామీని మోదీ ఇప్పటివరకు నిలబెట్టుకోలేదన్నారు.

### వామన మరియు పరశురామావతారములో

## దర్శనమిచ్చిన జగన్నాధుడు



విశాఖ సిటీః శ్రీ జగన్నాధ స్వామి వారి రథోత్సవాలలో భాగముగా మంగళవారం శ్రీ స్వామి వారు వామన మరియు పరశు రామావతారములో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున శ్రీ స్వామి వారిని నాదస్వర వాయిద్యాలతో మేలుకొలిపి ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ జగన్నాధ స్వామి వారి ప్రార్ధనా గాన సంఘం వారిచే ప్రార్ధనా తరంగిణి ,లలిత సహస్ర నామ పారాయణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భముగా మధ్యాహ్నం శ్రీరామ సేవాసమితి , శాంతిపురం ,విశాఖపట్నం వారి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ సాయి కళా నికేతన్ వ్యవస్తాపక నృత్య దర్శకురాలు యం.పద్మరాగిణి శిష్య బృందంవారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ ఉత్సవములో వివిధ దేవాలయాల ఈ.ఓ లు ఎ.జగన్నాధరావు , ఉత్సవ ప్రత్యేక అధికారి బిఆర్‌వివిఎస్ ప్రసాద్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బొత్సకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కె.కె.రాజు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం విశాఖలో ఆయన నివాసానికి వెళ్లిన ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు. వెళ్లి ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



*కోల్‌కతాలో ఐసీసీ (ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్) 91 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్‌కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందేస్తున్న పారిశ్రామికవేత్త సంజీవ్ గోయెంకా*

# దశలవారీగా దేవాలయాల అభివృద్ధి

### రాష్ట్రంలో టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తాం

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



శ్రీకాకుళంః రాష్ట్రంలో హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా పురాతన దేవాలయాలను గుర్తించి దశల వారీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తొలిసారి జిల్లా పర్యటనలో భాగంగా పురాతనమైన అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి మంత్రి వెల్లంపల్లిని శ్రీకాకుళం జిల్లా మంత్రి ధర్మాన కృష్ణదాస్, వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కిల్లి కృపారాణి, టెక్కలి సమన్వయకర్త పేడాడ తిలక్ మర్యాదపూర్వకంగా కలుసుకుని స్వాగతం పలికారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మంత్రి వెల్లంపల్లిచే వేదపండితులు శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్న ఆలయాలను అభివృద్ధి చేయమంటే నిబంధనలకు విరుద్ధంగా పురాతన దేవాలయా లను కూల్చివేశారని తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాలను కలుపుకుని టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఆలయాల అభివృద్ధిలో అర్చకులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆలయ అధికారులు, అర్చకులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు సదుపాయాలను కలగజేయాలని సూచించారు. ఆలయ అర్చకులకు ఆగమ శాస్త్ర పరీక్షల అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రి వెంట అధికారులు, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

### మున్సిపల్ మంత్రిని సన్మానించిన

## విశాఖ రాజకీయ ప్రముఖులు



విశాఖ సిటీః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణ అభివృద్ధి శాఖ మాత్యులు బొత్స సత్యనారాయణను పలువురు రాజకీయ ప్రముఖులు జన్మదినం సందర్భంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు, అందరూ సమిష్టిగా కృషిచేసి మేయర్‌పీఠాన్ని కైవశం చేసుకోవల సిందిగా దానికి తగ్గ కార్యాచరణ రూపొందించి వలసిందిగా పార్టీ శ్రేణులకు మంత్రి పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నట్లయితే కచ్చితంగా జీవీఎంసీలో విజయం సాధించి తీరుతామని కాబట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ నవరత్నాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ బెహరా భాస్కర రావు, మాజీ కార్పొరేటర్లు బుడ్డా నీలకంఠం, సాయి లక్ష్మి, బాణాల శ్రీనివాస్, పోతిన హను మంతు, ముత్యాల నాయుడు, జీవీ కృష్ణా రావు, సేనాపతి అప్పారావు, హేమలత, పోతూ సత్యనారాయణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఎల్లపు రఘురాం, వాసుపల్లి జానకిరామ్ (జానీ), అమ్మోరు తదితరులు పాల్గొన్నారు.






# అర్హులైన అందరికి ఉచితంగా ఇల్లు

### - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యుజన సంక్షేమశాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్



విశాఖపట్నం : అర్హులైన అందరికి ఉచితంగా ఇల్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యుజన సంక్షేమశాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గాజువాకలో పాదుపు సంఘాల ఆత్మీయ సమావేశానికి మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరానికి 5 లక్షల గృహాల చొప్పున ఐదేళ్ళలో 25 లక్షల గృహాలను నిర్మించి పేదలకు అందజేయడం ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు. అందరు పిల్లలు పాఠశాలకు వెళ్ళి చదువుకోవడం ద్వారా విద్యావంతులు కావడం లక్ష్యంగా అమ్మఒడి పథకం రూపొందించారని జనవరి 26వ తేది నాటికి వారి తల్లుల ఖాతాలో పదిహేను వేలరూపాయల నగదును జమచేస్తారని తెలిపారు. రైతులకు, మహిళలకు వడ్డీలేని రుణాలు అందజేయడం ద్వారా నవరత్నాల అమలు చేయడం లక్ష్యంగా పేర్కొన్నారు. గాజువాక విశాఖనగరంలో కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు. అందరి సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యంగా స్పష్టం చేశారు. డా.వై.యస్.రాజశేఖరరెడ్డి తరహాలో వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు అభివర్ణించారు. గాజువాక శాసనసభ్యులు తిప్పలనాగిరెడ్డి నియోజకవర్గ సమస్యలను వివరించారు. జివియంసి కమిషనర్ డా.జి.సృజన మాట్లాడుతూ 58 నుండి 64 వార్డులలో పర్యటించి సమస్యలను గుర్తించడం జరిగిందని, శాసనసభ్యులు టి.నాగిరెడ్డి, పర్యాటకశాఖమాత్యులు ముత్తమశెట్టి శ్రీనివాస్‌లు గుర్తించిన రోడ్లు, లైటింగ్, సమస్యలను పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. పెంచిన పింఛన్లు అందజేయడం వార్డు వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సరకులు, నియోజకవర్గ, వార్డు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతాక్రమంలో చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి నాయకులు, జోనల్ కమిషనర్ డి.శ్రీధర్, జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

• VIJAYABHANU - Visakhapatnam •
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com